- aruhi group
www.mahaaprabha.com

నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

బుధవారం
9-09-2026

సంపుటి : 01 సంచిక : 169 పేజీలు : 08 వెల : ₹5/-

తెలంగాణ , ఆంధ్రప్రదేశ్.

Published From RANGAREDDY TELANGANA.RNI NO : TGTEL/26/A0738 VOLUME 01 ISSUE 169 NAMASTEY MAHAAPRABHA



Mr. NAKKA RAJU
Chairman of Mahaaprabha



03

కష్టాల్లో సౌత్ జోన్

- విజృంభించిన షమీ, ముఖేష్
- పోరాడుతున్న తిలక్ వర్మ
- పడిక్కల్ హాఫ్ సెంచరీ
- మూడో రోజూ ఈస్ట్ జోన్ దే జోరు
- సౌత్ జోన్ తో దులీప్ ట్రోఫీ ఫైనల్

టెన్షన్..టెన్షన్

ఎర్రవెల్లి టూ బోయిన్‌పల్లివరకు రాజకీయ కాక

- కేసీఆర్ ఫామ్‌హౌస్‌ను ముట్టడించిన కాంగ్రెస్ నేతలు
- అడ్డుకున్న పోలీసులు..? మాజీ సీఎం వ్యవసాయ క్షేత్రం చుట్టూ పహారా
- కేసీఆర్‌కు రక్షణగా కదిలిన బీఆర్ఎస్ శ్రేణులు
- రెండు పార్టీల పరస్పర నిరసనలతో ఉద్రిక్తత
- బీఆర్ఎస్ ముఖ్యనేతలను అరెస్టు చేసిన పోలీసులు
- పోలీసుల అదుపులో కేటీఆర్, హరీశ్‌రావు, తదితరులు..సాయంత్రానికి విడుదల
- కేసీఆర్ హత్యకు కుట్రలు : కేటీఆర్
- పాలక, ప్రతిపక్షాలకు వేర్వేరు నిబంధనలా? -హరీశ్‌రావు

తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. అసెంబ్లీ వేదికగా మొదలైన అధికార, ప్రతిపక్షాల వార్ చివరకు రోడ్డెక్కింది. స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారన్న నిరసనతో కాంగ్రెస్ ఎస్సీ సెల్ శ్రేణులు ఎర్రవెల్లిలోని మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌ను ముట్టడించడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఇరువర్గాల పోటాపోటీ నిరసనలు, బిష్టిబొమ్మల దహనాలతో ఎర్రవెల్లి పరిసరాలు రణక్షేత్రాన్ని తలపించాయి. మరోవైపు, కేసీఆర్‌ను కలిసేందుకు అసెంబ్లీ నుంచి ఎర్రవెల్లికి బయలుదేరిన కేటీఆర్, హరీశ్‌రావుతోపాటు పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు మార్గమధ్యంలోనే అడ్డుకుని అరెస్టు చేయడం రాజకీయంగా కలకలం రేపింది. హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకే తమ గొంతు నొక్కుతున్నారని బీఆర్ఎస్ నేతలు మండిపడగా, శాంతిభద్రతల పరిరక్షణ కోసమే ముందస్తు చర్యలు చేపట్టామని పోలీసులు స్పష్టం చేశారు.

మర్కుక్/కంటోన్మెంట్/జవహర్‌నగర్ సెప్టెంబర్ 8 (మహాప్రభ)
అసెంబ్లీ సమావేశాల ప్రారంభం నేపథ్యంలో సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బ్లాక్ టీషర్ట్స్‌తో మొదలెట్టిన నిరసన.. అటు ఇటు తిరిగి చివరకు మంగళ వారం కేసీఆర్ ఫామ్‌హౌస్‌ను కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు ముట్టడించే వరకు వెళ్లింది. ఇరుపార్టీల కార్యకర్తల ఆందోళనలతో ఎర్రవెల్లి రణక్షేత్రంగా మారింది. దళితుడైన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మర్కుక్ మండలం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రాన్ని ముట్టడించారు. కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు,

-మిగతా 3 లో





మంత్రుల శాఖలన్నీ మార్చాలని సూచించా

- క్యాబినెట్ విస్తరణపై అధిష్ఠానానిదే తుది నిర్ణయం
- నన్ను మంత్రివర్గంలోకి తీసుకోవాలా? వద్దా? అధిష్ఠానమే నిర్ణయిస్తుంది
- పీసీసీ అధ్యక్షుడిగా నా బాధ్యతలు కొనసాగుతున్నాయి
- శాఖల మార్పుపై సీఎం, అధిష్ఠానం నిర్ణయం
- పార్టీని సమర్థంగా నడపడమే నా లక్ష్యం
- బీసీ నాయకుడే సీఎం అవుతారు
- కాంగ్రెస్‌లోనే బీసీ సీఎం సాధ్యం: మహేశ్‌కుమార్‌గౌడ్

హైదరాబాద్,సెప్టెంబర్ 8 (మహాప్రభ)

: ప్రస్తుత రాష్ట్ర క్యాబినెట్‌లోని మంత్రుల శాఖలన్నింటినీ మార్చాలని తాను కాంగ్రెస్ అధిష్ఠానానికి సూచించానని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. క్యాబినెట్ విస్తరణ, మంత్రుల శాఖల మార్పుపై కీలక వ్యాఖ్యలు చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా తానూ చేయాల్సింది, సూచించాల్సింది అంతవరకేనని పేర్కొన్నారు. మిగిలిన నిర్ణయాలన్నీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పార్టీ అధిష్ఠానం చూసుకుంటుందని స్పష్టం చేశారు.క్యాబినెట్ విస్తరణ లేదా శాఖల కేటాయింపు అనేది పూర్తిగా అధిష్ఠానం పరిధిలోని అంశమని చెప్పారు. తనను మంత్రివర్గంలోకి తీసుకోవాలా? వద్దా? అనే విషయాన్ని పూర్తిగా అధిష్ఠానానికే వదిలేశామని అన్నారు. ప్రస్తుతం తనకు పార్టీని నడిపించే అత్యంత బాధ్యతాయుతమైన పీసీసీ

-మిగతా 3 లో



కొత్త మ్యాప్‌లో భారత్‌కు ఐరాస బిగ్ షాక్..!

- కొత్త ప్రపంచ మ్యాప్‌లో భారత్‌కు షాక్
- అరుణాచల్, అక్సాయ్‌చిన్ ప్రత్యేక ప్రాంతాలుగా చిత్రీకరణ
- పీఓకే, కాశ్మీర్ సరిహద్దులపై వివాదాస్పద సూచనలు
- దేశ సరిహద్దుల రూపురేఖల్లో మార్పులపై కలకలం
- అరుణాచల్‌కు నాగాలాండ్ సరిహద్దు తొలగింపు
- అక్సాయ్‌చిన్‌ను స్వతంత్ర విభాగంగా చూపింపు
- కాశ్మీర్‌పై నియంత్రణ రేఖను చుక్కల గీతతో సూచన
- క్షేత్రస్థాయి వాస్తవాలను వక్రీకరిస్తే తీవ్ర నిరసన: భారత్
- జమ్ముకాశ్మీర్, లడఖ్, అక్సాయ్‌చిన్, అరుణాచల్ భారత్‌లో అంతర్భాగమే

న్యూఢిల్లీ సెప్టెంబర్ 8 (మహాప్రభ)
దాదాపు 500 ఏళ్ల తర్వాత ప్రపంచ మ్యాప్ ను సవరించేందుకు వీలుగా ఐక్యరాజ్యసమితిలో ఓ తీర్మానం ఆమోదించారు. దీనికి భారత్ కూడా మద్దతిచ్చింది. అయితే ప్రస్తుతం భారత్ మ్యాప్ లో ఉన్న ప్రాంతాలన్నీ యథాతథంగా ఉండాలని ఆ తర్వాత కోరింది. అయితే తాజాగా ఐరాస విడుదల చేసిన మ్యాప్ లో మాత్రం భారత్ కు గట్టి షాక్ తగిలింది. దీనికి కారణం భారత్ భూభాగమైన అరుణాచల్ ప్రదేశ్, అక్సాయ్ చిన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ వంటి పలు ప్రాంతాలు ఇప్పుడు ఈ మ్యాప్ లో కనిపించడం లేదు.

-మిగతా 3 లో

ప్రధాని భద్రతలో కలకలం

- మోదీ ముంబయి పర్యటనకు ముందు అనూహ్య ఘటనలు
- వేదిక వద్ద అనుమానాస్పదంగా తిరిగిన ఇద్దరి అరెస్ట్
- ఒకరి వద్ద నకిలీ పీఎంవో ఐడీ కార్డు
- మరో వ్యక్తి వద్ద తుపాకీ స్వాధీనం
- పోటోకాల్ డ్రిల్ వేళ అప్రమత్తమైన భద్రతా సిబ్బంది
- నిందితుడిని రోహన్ పరేఖ్‌గా గుర్తించిన పోలీసులు
- బీకేసీ మాల్ ఘటనలో మరో ముగ్గురి అరెస్ట్
- మాల్ ఘటనకు మోదీ కార్యక్రమంతో సంబంధం లేదన్న పోలీసులు



03

4 నెలల్లో 23 మందికి ఉరిశిక్ష!

- యూపీలో ఓ ఫాస్ట్‌ట్రాక్ జడ్జి రికార్డు



03

మీ తల్లిని కాదు..నా తల్లిని అన్నారు

ఆవేశం మీకు కాదు.. నాకుండాలి

హరీశ్‌రావుపై స్పీకర్ ఆగ్రహం



- మహిళా ఎమ్మెల్యేలపై దాడికి సమాధానం చెప్పాలన్న బీఆర్ఎస్
- ఘటనపై పూర్తి నివేదిక కోరామన్న శ్రీధర్ బాబు
- నివేదిక వచ్చిన తర్వాత చర్యలుంటాయన్న స్పీకర్
- స్పీకర్ పై వ్యాఖ్యలకు సమాధానం చెప్పాలన్న కాంగ్రెస్
- స్పీకర్ అంటే తమకు చాలా గౌరవం ఉందన్న హరీశ్ రావు
- తాతా మధు స్పీకర్ ను ఉద్దేశించి అలా మాట్లాడలేదు
- స్పీకర్ అలా భావిస్తే విచారం వ్యక్తం చేస్తున్నామన్న హరీశ్
- పోలీసులపై కేటీఆర్ దాడి చేశారన్న మంత్రి సీతక్క
- ఈ వివాదాలను ఇంతటితో ఆపాలన్న ఏలేటి
- శాసన సభలోవాడీ వేడి చర్చ

హైదరాబాద్ సెప్టెంబర్ 8 (మహాప్రభ)
రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో సోమవారం ఉదయం జరిగిన ఘటనలపై మంగళవారం కూడా సభలో వాగ్యుద్ధం జరిగింది. ఆవేశం మీకు కాదు.. నాకు ఉండాలి అంటూ..ఒక దశలో స్పీకర్ ప్రసాద్‌కుమార్.. హరీశ్‌రావుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండో రోజు సభ ప్రారంభమైన వెంటనే నల్లబ్యాడ్జీలతో బీఆర్ఎస్ సభ్యులు హాజరయ్యారు. సీనియర్ మహిళా సభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిని అవమానించిన పోలీసులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సభ్యులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే.. తిరిగి వారిపైనే అక్రమ కేసులు పెట్టారని ఆవేశంగా మాట్లాడారు. రాష్ట్రంలోని యావత్ మహిళలపై జరిగిన దాడిగా దీన్ని పరిగణిస్తున్నామన్నారు. “

-మిగతా 3 లో



కలియుగ దుశ్శాసనుడు రేవంత్

- గౌరవ సభను కౌరవ సభగా మార్చారు
- మహిళా ఎమ్మెల్యేలను అవమానించారు:హరీశ్
- దాడికి గురైన వారిపై ఉల్టా కేసులు
- కేసీఆర్ ఇంటిపై దాడికి యత్నం శోచనీయం.. మహానేత చావు కోరుకోవడం బాధాకరం
- కాంగ్రెసొచ్చాకే అన్నివర్గాల కష్టాలు
- గొంతునొక్కినా గళమెత్తుతాం
- సర్కార్ వైఫల్యాలు బయటపెడ్తం
- అసెంబ్లీలో బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీశ్‌రావు

హైదరాబాద్, సెప్టెంబర్ 8 (మహాప్రభ)
రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి కలియుగ దుశ్శాసనుడని, గౌరవ సభను కౌరవ సభగా మార్చిన ఘనత ఆయనకే దక్కిందని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. మంగళవారం అసెంబ్లీ ఆవరణలో, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ వద్ద ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ మహిళా సభ్యులు సబితా ఇంద్రారెడ్డి గొంతుపిసికి, సునీతాలక్ష్మారెడ్డి చీరలాగి మహిళా లోకాన్ని అవమానించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. దాడికి గురైన మహిళా ఎమ్మెల్యేలపైనే రివర్స్‌లో కేసులు పెట్టారని మండిపడ్డారు. స్పీకర్ అంటే గౌరవం ఉన్నదని చెప్పినా తమ సభ్యుడిని అరెస్ట్ చేయడం దారుణమని మండిపడ్డారు

-మిగతా 3 లో



03

పొగ తాగకపోయినా బలవుతున్నారు!

- పరోక్ష ధూమపానంతో పెరుగుతున్న ముప్పు
- 33 ఏళ్లలో 50 శాతం పెరిగిన మరణాలు
- 2023లో 44.4 కోట్ల మందిపై ప్రభావం
- పిల్లల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు
- 3.25 లక్షలకు చేరిన మరణాలు
- గుండె, శ్వాసకోశ వ్యాధుల ముప్పు అధికం
- 204 దేశాల్లో అధ్యయనం చేసిన పరిశోధకులు



03

బ్రిక్స్‌లో భారత్ కొత్త ఎజెండా

- వాణిజ్యం నుంచి ఏఐ వరకు ఫోకస్
- 12, 13 తేదీల్లో ఢిల్లీలో 18వ బ్రిక్స్ సదస్సు
- 11 సభ్య దేశాలతో విస్తరించిన బ్రిక్స్‌కు భారత్ నాయకత్వం
- ఇంధన భద్రత, వాతావరణ మార్పులు,. అభివృద్ధి ఫైనాన్స్‌పైనా చర్చలు

సంక్షోభంలోకి రాష్ట్రాన్ని నెట్టిన రేవంత్ ప్రభుత్వం.

-- రేవంత్ ప్రభుత్వం పతనం కావడం తథ్యం

--కె. సి.ఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం.



వనపర్తి సెప్టెంబర్ 8 (మహాప్రభ)

సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూర్తి హామీలను నమ్మి మార్పు కోరుకొని ప్రజలు నేడు హరిగోస పడుతున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈరోజు వారి స్వగృహంలో జరిగిన పత్రికా సమావేశంలో రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు ఇంతియాజ్ ఇసాక్ తో కలసి మాట్లాడారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ 6గ్యారంటీలు 13డిక్లరేషన్లు 420హామీలు 100రోజులలో ఇస్తామని 1000రోజులైనా అమలు చేయలేకపోవడం వల్ల బి.ఆర్.ఎస్ పార్టీ ఇచ్చిన 8రోజుల నిరసన కార్యక్రమాలలో లక్షలాదిగా ప్రజలు రోడ్ల మీదికి వచ్చి ప్రభుత్వంపై తమ నిరసన వ్యక్తం చేశారని అన్నారు.

ముఖ్యాంశాలు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్డులు ముద్రించి హామీలు ఇచ్చి మోసం చేసింది. 100రోజులలో 6గ్యారంటీలు, 13డిక్లరేషన్లు,420హామీలు 1000రోజులు అయిన పూర్తి కాలేదు. 8రోజుల నిరసన కార్యక్రమాలు ప్రభుత్వాన్ని చీల్చి చెందాదింది. సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు ధన్యవాదాలు. ప్రతిపక్ష పాత్ర సమర్థవంతంగా పోషించడం జరిగింది. సంపూర్ణమైన క్యాబినెట్ లేని ప్రభుత్వంగా చరిత్రలో నిలిచింది. కీలకమైన శాఖల పాలనా విఫలం. పాలిటెక్నిక్ 97జి.ఓ ఎత్తివేయాలి. విద్యాశాఖ ఘోరంగా విఫలం. గురుకులాలలో విద్యార్థులు ఆత్మహత్యలు. ఆకునూరి.మురళి కమిషన్ ఏమైంది. మురళి నివేదిక బుట్ట దాఖలు. నివేదిక అమలు చేయలేని సమర్థ ప్రభుత్వం.

హోమ్,మునిసిపల్,విద్యా,శాఖలలో దగ్గర పెట్టుకొని విపరీతమైన అవినీతి.

అంతర్గత కుమ్ములాటలతో అభివృద్ధి పాతాళం లోకి పోయింది. హామీల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. రైతుల సంక్షేమం గాలికి వదిలేశారు. ఒక్క యూరియా బస్తా కోసం ఎదురుచూపులు,రోడ్లపై పడిగాపులు. యూరియా యాప్ ద్వారా రైతుల నోట్లో మట్టి. పెంచుతామన్న రైతు బంధుకు దిక్కులేదు. రైతు భీమాకు మంగళం. కె.సి.ఆర్ సంక్షేమ పథకాలకు మంగళం. సాగు నీటి వాటాలు కాపాడుకోవడంలో విఫలం. కె.ఎల్. ఐ ద్వాంమాత్రమే నడుస్తుంది. సాగు,తాగు నీటికి కటకట. జూరాల వరద నీళ్లు ఆంధ్రా పాలు జేసింది. శ్రీశైలంలో సమృద్ధిగా నీళ్లు ఉన్నా పాలమూరు రంగారెడ్డి రిజర్వాయర్లు నింపే సామర్థ్యం లేదు. నార్లపూర్, ఎదుల, వట్టెం రిజర్వాయర్లు వాడుకోలేని దుస్థితి. తులం బంగారంపై మహేష్ గౌడ్ దాటవేత ధోరణి. కె.సి.ఆర్ వచ్చే నాటికి విద్యుత్తు సామర్థ్యం కేవలం 7వేల మెగావాట్లు 25వేల మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసాము. సబ్ స్టేషన్ల దగ్గర రైతులు ధర్నా మీ అసమర్థత. కరెంట్,సాగునీటి వ్యవస్థను కాంగ్రెస్ పార్టీ సంక్షోభంలోకి నెట్టివేసింది. రాష్ట్రాన్ని సంక్షోభంలో నెట్టిన అసమర్థ రేవంత్ ప్రభుత్వం. కె.సి.ఆర్ ని తూలనాడడమే రేవంత్ రెడ్డి ప్రధానఎజెండా. మీ పతనం తర్వాతనే కె.సి.ఆర్ సభలో అడుగు పెడతాడు.

మా అభివృద్ధికి ప్రారంభోత్సవాలు. రేవంత్ లక్కీ భాస్కర్ ప్రజల దురదృష్టం.

ప్రజలు మోసపోయి మార్పుకు నాంది పలికారు. ప్రజల ఆందోళనలు,ఆక్రోశం మా నిరసనల ద్వారా ప్రస్ఫుటించింది. ఈ సమావేశంలో ఇంతియాజ్ ఇసాక్ గట్టు యాదవ్, బి.లక్ష్మయ్య,వాకిటి.శ్రీధర్, పలుస.రమేష్ గౌడ్,గంధం.పరంజ్యోతి,తదితరులు ఉన్నారు.

మంచినీళ్ల కోసం కొట్టుకున్న పాక్ సైనికులు..

--22 మందికి గాయాలు



న్యూఢిల్లీ: సెప్టెంబర్ 8 మహాప్రభ

పాకిస్తాన్‌లో సైనికులకు సరిపడా మంచి నీళ్లు కూడా ఇవ్వలేకపోతోంది ప్రభుత్వం. కానీ, బయటకు మాత్రం ఏదో గొప్ప దేశంలాగా ప్రగల్భాలు పలుకుతుంది. అక్కడ సైనికులే మంచి నీళ్ల కోసం కొట్టుకునే పరిస్థితి తలెత్తిందంటే ఆ దేశం పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అంతేకాదు.. అక్కడ నీటి కొరత ఎలా వేధిస్తుందో అంచనా వేయవచ్చు.తాజాగా పాకిస్తాన్‌లో రెండు గ్రూపులకు చెందిన సైనికులు మంచి నీటి కోసం పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ ఘటనలో 22 మంది సైనికులు గాయపడ్డట్లు తెలుస్తోంది. ఈ ఘటన పాకిస్తాన్‌లోని అప్పర్ సైత్ పజిరిస్తాన్ ప్రాంతంలోని అస్మాన్ మాంజా బ్రిగేడ్ హెడ్‌క్వార్టర్స్‌లో జరిగింది. అక్కడి నీటి పంపిణీ కేంద్రంలో సైనికుల మధ్య ఘర్షణ తలెత్తింది. స్పెషల్ సర్వీస్ గ్రూప్ (ఎస్ఎస్‌జీ) కమాండోలు, ఫ్రంటియర్ కార్ప్స్ (ఎఫ్‌సీ) ట్రూప్స్‌కు, ప్లెయిన్ క్లోత్స్ మిలిటరీ ఇంటెలిజెన్స్ పర్సనల్ గ్రూప్‌కు మధ్య ఈ వివాదం నడిచింది. వీరు విధులు నిర్వర్తించే ఈ ప్రాంతంలో తీవ్ర నీటి కొరత ఉంది. దీంతో ట్యాంకర్ల ద్వారానే కొంతకాలంగా నీటి సరఫరా జరుగుతోంది. విధుల్లో ఉన్న ఆయా గ్రూపులకు చెందిన సైనికులు ఈ ట్యాంకర్ల నీటినే వాడుకోవాలి. అయితే, తాజాగా ఒక ట్యాంకర్ వచ్చిన సందర్భంగా ఆ నీటిని తామంటే తామే వాడుకుంటామంటూ ఈ గ్రూపుల మధ్య ఘర్షణ జరిగింది. ఒక గ్రూపు సైనికులు, మరో విభాగపు సైనికులపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. పరస్పరం దాడులు చేసుకోవడంతో దాదాపు 22 మంది సైనికులు గాయపడ్డారు. ఈ ఘటనలో గాయపడ్డవారికి అక్కడి ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. అయితే, ఈ ఘటన ద్వారా పాక్ సైనికులు ఎంత క్రమ శిక్షణతో ఉంటారో తేలింది. అలాగే, పాక్ సైన్యంలోని డొల్లతనం, నిధుల లేమి వంటివి కూడా మరోసారి చర్చకు వస్తున్నాయి.

స్పీకర్‌ను అవమానించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం

-ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణుల నిరసన -- దేవరకద్రలో ధర్నా



దేవరకద్ర సెప్టెంబర్ 8 మహాప్రభ

దేవరకద్ర: తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ దేవరకద్ర మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్సీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న శాసనసభ స్పీకర్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. రాజ్యాంగ వ్యవస్థల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని, రాజకీయ విమర్శలు హద్దులు దాటకూడదని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ ధర్నాలో మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, 5వ వార్డు కౌన్సిలర్ రామాంజనేయులు, 2వ వార్డు కౌన్సిలర్ భీమన్న, 7వ వార్డు కౌన్సిలర్ బీరప్ప, 6వ వార్డు కౌన్సిలర్ బాలరాజు, జీనిగిరాల నాగరాజు, బోగల్ సత్తితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిశుభ్రతకు పెద్దపీట.. 3వ వార్డులో పారిశుద్ధ్య పనులు ముమ్మరం

చైర్మన్ దమయంతి గోవర్ధన్‌రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం



దేవరకద్ర సెప్టెంబర్ 8 మహాప్రభ

దేవరకద్ర: పట్టణ పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ దేవరకద్ర మున్సిపాలిటీలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్‌రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో 3వ వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. వార్డులోని ఎంఈఓ కార్యాలయం సమీపంలో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలు, మట్టి కుప్పలను జేసీబీ సహాయంతో తొలగించి పరిసరాలను పూర్తిగా శుభ్రం చేశారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. పరిశుభ్రమైన దేవరకద్రే లక్ష్యంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్య పనులను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ మున్సిపాలిటీకి సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఐదో వార్డ్ కౌన్సిలర్ రామాంజనేయులు పాల్గొన్నారు

దేవరకద్రలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

గంజాయి, మారణాయుధాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం.. వాహనాల విస్తృత తనిఖీలు





దేవరకద్ర సెప్టెంబర్ 8 మహాప్రభ

దేవరకద్ర: నేరాల నియంత్రణ, అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసే లక్ష్యంతో దేవరకద్ర పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఎస్పై భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీసు సిబ్బంది పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా కనిపించిన కార్లు, ఇతర వాహనాలను ఆపి తనిఖీ చేస్తూ ప్రయాణికుల వివరాలు, వాహనాల పత్రాలను పరిశీలించారు. ముఖ్యంగా గంజాయి, మారణాయుధాలు లేదా ఇతర అక్రమ వస్తువుల తరలింపు జరుగుతుందన్న అనుమానంతో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘా మరింత పెంచడంతో పాటు, ప్రజల భద్రతకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని పోలీసులు స్పష్టం చేశారు. ఆకస్మిక తనిఖీలతో అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిలో అప్రమత్తత నెలకొంది. ప్రజల భద్రతే లక్ష్యంగా.. నేరాల నియంత్రణే ధ్యేయంగా దేవరకద్ర పోలీసులు చేపడుతున్న ఆకస్మిక తనిఖీలకు ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తోంది.

నెలవారీ జీతం కోసం దడవాయి కూలీల 'చలో రవీంద్ర భారతి'

-ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి భారీగా తరలివెళ్లిన కూలీలు





దేవరకద్ర సెప్టెంబర్ 8 మహాప్రభ

దేవరకద్ర: వ్యవసాయ మార్కెట్లలో పనిచేస్తున్న దడవాయి కూలీలకు నెలవారీ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న దడవాయి కూలీలు, మార్కెట్ చైర్మన్లు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతికి తరలివెళ్లారు. రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన సమావేశంలో కూలీల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, నెలవారీ వేతనం కల్పించాలని డిమాండ్ చేయనున్నారు. దేవరకద్ర మున్సిపల్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్‌తో పాటు వివిధ మండలాల మార్కెట్లకు చెందిన దడవాయి కూలీలు ఐక్యంగా కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు బయలుదేరారు. కూలీల ప్రధాన డిమాండ్‌ను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

ప్రధాని సభా ప్రాంగణంలో భద్రతా వైఫల్యం..

-నకిలీ అధికారి అరెస్ట్, తుపాకీ స్వాధీనం..!



న్యూఢిల్లీ: సెప్టెంబర్ 8 మహాప్రభ

ప్రధాని నరేంద్ర మోడీ ముంబై పర్యటనకు కొన్ని గంటల ముందే కలకలం రేగింది. ప్రధాని సభా ప్రాంగణంలో భద్రతా వైఫల్యం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో ఇద్దరు ఒక అధికారి, అతడి బాడీగార్డ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రధాన మంత్రి కార్యాలయం అధికారిగా ఫోర్జరీ ఐడీ కార్డు కలిగిన వ్యక్తిని, అతడి బాడీగార్డ్‌ను అదుపులోకి తీసుకున్నారు. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని నీతా ముకేశ్ అంబానీ కల్చరల్ సెంటర్‌లో వీరు అనుమానాస్పదంగా సంచరించడంతో పోలీసులు తనిఖీ చేశారు. దాంతో, ఇద్దరూ దొరికిపోయారు. వీరి నుంచి ఒక తుపాకీ స్వాధీనం చేసుకున్నారు.ముంబైలోని జియో వరల్డ్ సెంటర్‌లో ప్రధాని నరేంద్ర మోడీ సభ ఆరంభానికి భద్రతా వైఫల్యం నెలకొంది. ఫిన్‌టెక్ ఫెస్ట్ 2026 ఆవిష్కరణకు ప్రధాని రాక నేపథ్యంలో ఇద్దరు వ్యక్తులు నకిలీ గుర్తింపు కార్డులతో సభా ప్రాంగణంలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని నీతా ముకేశ్ అంబానీ కల్చరల్ సెంటర్‌లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వీరిని తనిఖీ చేసిన పోలీసులు అనంతరం.. అదుపులోకి తీసుకున్నారు.ప్రధాన మంత్రి కార్యాలయం అధికారిగా నకిలీ ఐడీ కార్డు కలిగిన వ్యక్తిని రోషన్ పరేఖ్‌గా గుర్తించారు. అతడి బాడీగార్డ్ నుంచి తుపాకీని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ఉన్నత స్థాయి భద్రత ఉన్నప్పటికీ వీరిద్దరు నకిలీ ఐడీ కార్డులతో అంత దూరం ఎలా రాగలిగారు? అనే కోణంలో ముంబై నేర విభాగం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే నిబంధనలు ఉల్లంఘించినట్లేనా..

--మెటాను నిలదీసిన సీజేపీ



న్యూఢిల్లీ: సెప్టెంబర్ 8 మహాప్రభ

తమ పోస్టులను ఇన్‌స్టాగ్రామ్ పదేపదే తొలగించడంపై మెటాపై సీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వాన్ని ప్రశ్నించినంత మాత్రాన నిబంధనలు ఉల్లంఘించినట్లేనా అని మెటాను సీజేపీ ప్రశ్నించింది. దీనిపై తాజాగా సీజేపీ ఫౌండర్ అభిజీత్ దీప్కే సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.తాము చేస్తున్న పోస్టులు నిబంధనలకు అనుగుణంగా ఉన్నా సరే.. వాటిని మెటా కావాలనే తొలగిస్తోందని దీప్కే ఆరోపించారు. సీజేపీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో చేసిన పలు పోస్టులను ఆ సంస్థ మాతృసంస్థ మెటా తొలగించిన విషయాన్ని ఆయన గుర్తించారు. తమ పోస్టులు ఎక్కువగా ప్రభుత్వాన్ని ప్రశ్నించేవిగానే ఉంటాయని, అవి ఇన్‌స్టాగ్రామ్ కమ్యూనిటీ గైడ్‌లైన్స్‌కు అనుగుణంగానే ఉంటాయన్నారు. ప్రజల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తేనే నిబంధనలు ఉల్లంఘించినట్లు అవుతుందా అని మెటాను ఆయన నిలదీశారు. సీజేపీ మరో నేత సౌరవ్ దాస్ కూడా ఇదే అంశంపై మెటాను ప్రశ్నించారు.తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ విషయంలో కూడా మెటా ఇలాగే వ్యవహరిస్తోందన్నారు. తన ఖాతాను మెటా నియంత్రిస్తోందని, పోస్టులను తొలగిస్తోందని, కొన్నిరోజులు పని చేయకుండా చేస్తోందని ఆయన ఆరోపించారు. దిమాగి నక్సల్స్ అంటూ చేసిన పలు పోస్టులను మెటా ఇటీవల తొలగించింది. సెన్సిటివ్ కంటెంట్ అంటూ తొలగించింది. దీనిపైనే మెటా అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. ప్రభుత్వ ఒత్తిడికి లొంగవద్దని కోరింది.

కొత్త మ్యాప్‌లో భారత్‌కు ఐరాస బిగ్ షాక్..!

మొదటి తరువాయి

ఐరాసలో ఆఫ్రికన్ యూనియన్ ప్రతిపాదించిన కరెక్ట్ ది మ్యాప్ తీర్మానానికి భారత్ మద్దతు తెలిపినప్పటికీ, ఈ కొత్త మ్యాప్ లో దేశ సరిహద్దులను వివాదాస్పదంగా చూపించడం కలకలం రేపుతోంది. ముఖ్యంగా భారత్ అంతర్భాగంగా భావించే అరుణాచల్ ప్రదేశ్, అక్సాయ్ చిన్ ప్రాంతాలను భారత్, చైనా సరిహద్దుల మధ్య ఉన్న ప్రత్యేక స్వతంత్ర సరిహద్దు ప్రాంతాలుగా చూపించడం వివాదానికి దారితీసింది. ఈ కొత్త పటంలో ఈ రెండు ప్రాంతాల అంతర్గత రూపురేఖలను మార్చేశారు. అరుణాచల్ ప్రదేశ్ కు నాగాలాండ్ తో ఉన్న సరిహద్దును తొలగించి, దాన్ని కేవలం అస్సాం, చైనా సరిహద్దులతో ముడిపడి ఉన్న స్వతంత్ర ప్రాంతంగా చూపించారు. అలాగే అక్సాయ్ చిన్ ను కూడా పశ్చిమాన భారత్ తో, తూర్పున చైనాతో సరిహద్దులు కలిగిన స్వతంత్ర విభాగంగా ప్రతిపాదించారు. అయితే ఈ సరిహద్దు మార్పులకు గల కారణాలను ఐక్యరాజ్యసమితి ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. అలాగే జమ్మూ కాశ్మీర్ అంశాన్ని కూడా ఐరాస ప్రస్తావించింది. భారత్, పాకిస్తాన్ మధ్య ఉన్న నియంత్రణ రేఖను చుక్కల గీతతో సూచించింది. కాశ్మీర్ తుది స్థితిపై ఇరు దేశాల మధ్య ఇంకా ఏకాభిప్రాయం కుదరలేదని మ్యాప్ దిగువన ఒక గమనిక ద్వారా పేర్కొంది. దీనిపై భారత్ స్పందిస్తూ.. క్షేత్రస్థాయి వాస్తవాలను ఏ రూపంలో తప్పుగా చూపించే ప్రయత్నాలనైనా తీవ్రంగా నిరసిస్తామని స్పష్టం చేసింది. దీనిపై స్పందించిన భారత్.. జమ్మూ కాశ్మీర్, లడఖ్, అక్సాయ్ చిన్ తో పాటు అరుణాచల్ ప్రదేశ్ భారత్ లో అంతర్భాగమని పునరుద్ఘాటించింది.

మంత్రుల శాఖలన్నీ మార్చాలని సూచించా

మొదటి తరువాయి

అధ్యక్ష పదవి ఉన్నదని, ఆ బాధ్యతను సమర్థంగా నిర్వహించేందుకు శక్తివంచనలేకుండా కృషిచేస్తున్నానని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీసీ నాయకుడు ముఖ్యమంత్రి అవుతారని, అది కాంగ్రెస్‌లోనే సాధ్యమని వ్యాఖ్యానించారు.

ప్రధాని భద్రతలో కలకలం



ముంబై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముంబయి పర్యటన నేపథ్యంలో కీలక పరిణామం జరిగింది. మోడీ పాల్గొనే కార్యక్రమం వేదిక వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి నకిలీ పీఎంఓ ఐడీ కార్డు, ఒక తుపాకిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనతో ప్రధాని రాకకు ముందే ముంబయిలో హై అలర్ట్ ప్రకటించారు. సోమవారం రాత్రి భద్రతా దళాలు ప్రోటోకాల్ డ్రిల్ నిర్వహిస్తుండగా ఈ ఘటన జరిగింది.

మంగళవారం సాయంత్రం ముంబయిలోని బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ (బీకేసీ) ప్రాంతంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోడీ పాల్గొనాల్సి ఉంది. అయితే, వేదిక వద్ద ప్రధాన మంత్రి కార్యాలయానికి చెందిన అధికారిగా చెప్పుకుంటూ తిరుగుతున్న వ్యక్తులు బీకేసీలోని నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్‌లోకి ప్రవేశించారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది వారిద్దరి అనుమానాస్పద ప్రవర్తనను గమనించి అడ్డుకున్నారు. వారివద్ద ఉన్న ఐడీ కార్డులను తనిఖీ చేసి నకిలీవని గుర్తించారు. అనంతరం వారిద్దరిని ముంబయి పోలీసులకు అప్పగించారు. అనుమానితుడిని రోహన్ పరేఖ్‌గా పోలీసులు గుర్తించారు.

'షాపింగ్? మాల్' ఘటనకు మోడీ ఈవెంట్'కు సంబంధం లేదు'

ఇదిలా ఉండగా, ముంబయిలో బీకేసీలో ఉన్న ఒక షాపింగ్ మాల్‌లోకి తుపాకీతో ప్రవేశించడానికి ప్రయత్నించిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. అయితే, ఈ ఘటన సోమవారమే బీకేసీలోని 'జియో వరల్డ్ ప్లాజా'లో జరిగిందని, దీనికి ప్రధాని కార్యక్రమంతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

ఓ అధికారి తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం షాపింగ్ ప్లాజాలో ఉన్న ఓ షాపింగ్ మాల్‌లోకి గుర్తుతెలియని ముగ్గురు అనుమానితులు ప్రవేశించడానికి యత్నించారు. భద్రతా సిబ్బంది వారిని అడ్డుకోగా, వారు అనుమానాస్పదంగా ఉన్న ప్రభుత్వ గుర్తింపు కార్డును చూపించి, గార్డులతో వాదించి, బలవంతంగా లోపలికి వెళ్లారు. ఆ సమయంలో అక్కడే ఉన్న మాల్ సెక్యూరిటీని తుపాకీ చూపించి బీకేసీలోని జియో వరల్డ్ ప్లాజాలోకి బలవంతంగా ప్రవేశించారు. అనంతరం విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని నిందితులను అరెస్టు చేశారు. అయితే, నిందితుల వద్ద లభించిన ఆయుధానికి లైసెన్స్ ఉన్నట్లు తేలిందని, ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకోవడానికి దర్యాప్తును ముమ్మరం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

4 నెలల్లో 23 మందికి ఉరిశిక్ష!

యూపీలో ఓ ఫాస్ట్‌ట్రాక్ జడ్జి రికార్డు



ముజఫర్‌నగర్(యూపీ), సెప్టెంబర్ 8

నాలుగు నెలల్లో 23వ ఉరిశిక్షను ఒక వరకట్న మరణ కేసులో విధించిన అదనపు జిల్లా సెషన్స్ జడ్జి రవికుమార్ దివాకర్ పిరికి న్యాయమూర్తి అని పిలిపించుకోవడం కంటే చావే మేలని అన్నారు. వరకట్నం కోసం తన భార్యను తగలబెట్టిన నదీమ్‌కు మరణశిక్ష విధిస్తూ మాఫియాలు, గ్యాంగ్‌స్టర్లు లేదా నేరస్థుల ఒత్తిడికి లొంగిపోయి తాను తన న్యాయ విధులను నిర్వర్తించబోనని జడ్జి చెప్పారు.ఫాస్ట్-ట్రాక్ కోర్టు జడ్జి మాట్లాడుతూ దేవుడికి తప్ప మరెవరికీ భయపడకూడదని తన తల్లిదండ్రులు తనకు నేర్పించారని, బలవంతులు, మాఫియాలు, గ్యాంగ్‌స్టర్లు లేదా నేరస్థులకు భయపడి వ్యవహరించడం న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. పిరికివాడైన న్యాయమూర్తిగా ముద్రపడటం కంటే మరణించడమే మేలని, తన సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయగలిగినంత కాలం తన విధులను కొనసాగిస్తానని దివాకర్ పేర్కొన్నారు.

కలియుగ దుశ్శాసనుడు రేవంత్

మొదటి తరువాయి

దళితులపై కాంగ్రెస్‌కు నిజంగా ప్రేముంటే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ఏమైంది..? అంబేద్కర్ విగ్రహానికి తాళాలెందుకు వేశారు? అని ప్రశ్నించారు. మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడిని పోలీసులు పరిశీలిస్తారని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పడం ఆక్షేపణీయమని మండిపడ్డారు. సబితాఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డిపై దాడి ఘటనలో ఎలాంటి విచారణ జరుపకపోవడం బాధాకరమని విమర్శించారు. స్పీకర్ అంటే ఎంతో గౌరవమున్నదని, వ్యక్తిగతంగా ఉన్న అభిమానం స్పీకర్ మనసుకూ తెలుసునని పేర్కొన్నారు. తాతామధు స్పీకర్‌ను ఏం అనలేదని, ఒకవేళ నొచ్చుకొని ఉంటే పార్టీ తరఫున కూడా విచారం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు.ూవస్త్రఅంశ్రీఘ్అజవ దీఝీఅఎష్ట్ర కేసీఆర్ ఇంటిపై దాడి వికృత చర్య

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటిపై కాంగ్రెస్ శ్రేణుల దాడి వికృత చర్య అని హరీశ్‌రావు మండిపడ్డారు. జవహర్‌నగర్ పీఎస్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, మాణిక్‌రావుతో కలిసి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలు బట్టబయలవుతాయనే సీఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపారని దుయ్యబట్టారు.

స్పీకర్ గడ్డం ప్రసాద్ మీడియాతో చిట్‌చాట్ చేసి మహిళా ఎమ్మెల్యేలపై దాడి జరుగలేదనడం ఏంది? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. బీజేపీ సభ్యులు ప్లకార్డులు తీసుకువెళ్తే అడ్డుకోలేదని, తాము టీ షర్ట్‌లు వేసుకుంటే అడ్డుకున్నారని మండిపడ్డారు. బీజేపీ, కాంగ్రెస్ మైత్రీ బంధానికి ఇదే నిదర్శనమని స్పష్టంచేశారు. రాష్ట్రానికి హోంమంత్రిగా ఉన్న రేవంత్‌రెడ్డి మహిళా ఎమ్మెల్యేలపై దాడికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని, కేంద్రం, గవర్నర్ జోక్యం చేసుకొ ని రాష్ట్రపతి పాలన పెట్టాలని కోరారు. రాష్ట్ర పరిస్థితులపై రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు

కష్టాల్లో సౌత్ జోన్

- విజృంభించిన షమీ, ముఖేష్
- పోరాడుతున్న తిలక్ వర్మ
- పడిక్కల్ హాఫ్ సెంచరీ
- మూడో రోజూ ఈస్ట్ జోన్ దే జోరు
-- సౌత్ జోన్ తో దులీప్ ట్రోఫీ ఫైనల్



చెన్నై:

ఈస్ట్ జోన్ తో జరుగుతున్న దులీప్ ట్రోఫీ-2026 ఫైనల్లో సౌత్ జోన్ కష్టాల్లో పడింది. ఈ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన ఈస్ట్ జోన్ మొదటి ఇన్నింగ్స్ లో 708 పరుగుల భారీ స్కోరు సాధించింది. సారథి ఇషాన్ కిషన్ (270) విధ్వంసకర డబుల్ సెంచరీతో సత్తా చాటాడు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన సౌత్ జోన్.. మంగళవారం మూడో రోజు ఆట ముగిసే సమయానికి 6 వికెట్ల నష్టానికి 242 పరుగులు చేసింది. ప్రస్తుతం సౌత్.. ఈస్ట్ టీమ్ తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఇంకా 466 పరుగులు వెనుకబడి ఉంది. కెప్టెన్ తిలక్ వర్మ (56 బ్యాటింగ్; 133 బంతుల్లో 5 ఫోర్లు) పోరాడుతున్నాడు. అంతకుముందు దేవదత్ పడిక్కల్ (62; 104 బంతుల్లో 4 ఫోర్లు) కీలకమైన అర్ధ శతకం చేసి అవుటయ్యాడు. పడిక్కల్, తిలక్ మినహా మిగతా బ్యాటర్లందరూ విఫలమయ్యారు. ఈస్ట్ బౌలర్లలో స్టార్ పేసర్లు మహమ్మద్ షమీ (2/17), ముఖేష్ కుమార్ (2/36) వికెట్లతో విజృంభించి బౌలింగ్ చేశారు.

ఆదుకున్న దేవదత్..

మంగళవారం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌత్ జోన్ కు ఆదిలోనే భారీ షాక్ తగిలింది. ఓపెనర్ రికీ భుయ్ (1) ను ప్రత్యర్థి బౌలర్ ముఖేష్ కుమార్ తక్కువ స్కోరుకే పెవిలియన్ కి పంపించాడు. దీంతో ఈస్ట్ జోన్ కేవలం 10 స్కోరుకే తొలి వికెట్ కోల్పోయింది. ఈ దశలో వన్ డౌన్ లో వచ్చిన దేవదత్ పడిక్కల్ సూపర్ బ్యాటింగ్ తో సౌత్ ఇన్నింగ్స్ ను ఆదుకున్నాడు. మరో ఓపెనర్ నారాయణ్ జగదీశన్ తో కలిసి స్కోరు బోర్డును ముందుకు సాగించాడు. పడిక్కల్ కాస్త ఆచితూచి ఆడినా.. జగదీశన్ మాత్రం వరుస బౌండరీలతో చెలరేగాడు. ఈ క్రమంలోనే వీరు రెండో వికెట్ కు 60 పరుగుల భాగస్వామ్యం ఏర్పరుచుకున్నారు. అయితే, ఈ దశలో పుంజుకున్న ఈస్ట్ బౌలర్ శిఖర్ మోహన్ అదిరే బంతితో జగదీశన్ (32) ను ఇంటిబాట పట్టించాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన షేక్ రషీద్ తో కలిసి పడిక్కల్ మరో కీలక భాగస్వామ్యం నెలకొల్పే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలోనే బాధ్యతగా ఆడుతున్న దేవదత్ 65 బంతుల్లో 4 ఫోర్లతో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే ఆ కొద్దిసేపటికే ముఖేష్ కుమార్ బౌలింగ్ లో భారీ షాట్ కు ప్రయత్నించిన పడిక్కల్ 62 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద దాస్ కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అదే సమయంలో మరో సెట్ బ్యాటర్ రషీద్ (27) ను షమీ అదిరే బంతితో ఎల్బీడబ్ల్యూగా బౌట్ చేసి సౌత్ జోన్ కు ఇంకో భారీ షాకిచ్చాడు. ఈ కఠిన సమయంలో మైదానంలోకి అడుగుపెట్టిన సారథి తిలక్ వర్మ చిరస్మరణీయ బ్యాటింగ్ తో ఆదుకునే ప్రయత్నం చేశాడు. రవిచంద్రన్ స్మరణ్ (55 బంతుల్లో 23) తో కలిసి 5వ వికెట్ కు 45 పరుగులు జోడించాడు. అనంతరం కుదురుగా ఆడుతున్న రవిచంద్రన్ ను కూడా షమీ పెవిలియన్ కి పంపాడు. 174 స్కోరుకే కీలకమైన 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిపోయిన సౌత్ ను తిలక్ వర్మ కెప్టెన్ ఇన్నింగ్స్ తో ఆదుకున్నాడు. ఒకవైపు వరుసగా వికెట్లు పడుతున్నా అతడు మాత్రం ప్రత్యర్థి బౌలర్లకు చెమటలు పట్టిస్తూ కీలకమైన పరుగులతో సత్తా చాటాడు. శ్రేయస్ గోపాల్ (26) తో కలిసి ఆరో వికెట్ కు 66 పరుగుల కీలకమైన భాగస్వామ్యాన్ని ఏర్పరిచాడు. అనంతరం భురేషి బౌలింగ్ లో గోపాల్ వెనుదిరిగినా.. తిలక్ మాత్రం బాధ్యతగా ఆడుతూ 123 బంతుల్లో 5 ఫోర్ల సహాయంతో అర్ధ శతకం సాధించాడు. దీంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి సౌత్ జోన్ 80 ఓవర్లలో 242/6 స్కోరు నమోదు చేసింది. తిలక్ వర్మ (56), సీవీ మిలింద్ (2) అజేయంగా క్రీజులో ఉన్నారు. ఈస్ట్ జోన్ బౌలర్లలో షమీ, ముఖేష్ చెరో 2 వికెట్లు పడగొట్టగా.. మోహన్, భురేషి తలో వికెట్ దక్కించుకున్నారు

టెన్షన్..టెన్షన్

మొదటి తరువాయి

కార్యకర్తలు భారీ సంఖ్యలో ఎర్రవెల్లికి తరలివచ్చారు. మర్కుక్ మండలం వరదరాజ్‌పూర్ గ్రామం వైపు నుంచి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున ఫామ్‌హౌస్ వైపు కదిలారు. పార్టీ జెండాలు పట్టుకుని, డప్పుల మోతల మధ్య కార్యకర్తలు నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. 'కేసీఆర్ డౌన్ డౌన్' అంటూ ఎర్రవల్లి పరిసరాలు రాజకీయ నినాదాలతో మార్మోగాయి. కాగా వరదరాజపూర్ చౌరస్తాలో కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు పోటాపోటీగా రేవంత్‌రెడ్డి, కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేయడంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది.

భారీగా పోలీసుల మోహరింపు

కాంగ్రెస్ కార్యకర్తలు ఫామ్‌హౌస్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు భారీగా మోహరించారు. ఫామ్‌హౌస్ పరిసర ప్రాంతాల్లో ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేసి కాంగ్రెస్ శ్రేణులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. నిరసనకారులు ముందుకు వెళ్లకుండా పోలీసులు పలు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించారు.

గజ్వేల్‌లో సైతం ఉద్రిక్తత

కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు, పార్టీ శ్రేణులు గజ్వేల్ నుంచి డప్పులతో ఫామ్ హౌస్ వైపు పెద్దఎత్తున బయల్దేరారు. దాంతో పోలీసులు వారిని ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. అలాగే కేసీఆర్‌కు రక్షణగా వెళ్తున్న గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులను సైతం పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గజ్వేల్, ప్రజ్ఞాపూర్, శ్రీగిరిపల్లి, గణేష్‌పల్లి, అల్లిరాజ్ పేట్, సింగరాయపల్లి చౌరస్తా, గౌరారం, పాములపర్తిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు నిరసనకు దిగారు. దీంతో పోలీసులు ఇరు పార్టీల శ్రేణులను చెదరగొట్టారు.

కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యేల అడ్డగింత

ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంగళవారం అసెంబ్లీ నుంచి ఎర్రవెల్లికి బయల్దేరడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసేందుకు వెళ్తున్న వారిని హకీంపేట, బొల్లారం వద్ద పోలీసులు అరెస్టు చేశారు. కేటీఆర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మర్రి రాజశేఖర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, పద్మారావుగౌడ్, కాలేరు వెంకటేశ్, గూడెం మహిపాల్‌రెడ్డి తదితరులను బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, మాణిక్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి తదితరులను జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు విషయం తెలియడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పోలీసు స్టేషన్లకు తరలివచ్చారు. హకీంపేట వద్ద బీఆర్ఎస్ నేతలు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి పర్యవేక్షణలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. మాజీ ముఖ్యమంత్రి నివాసం వద్ద భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా అరెస్టు చేసినట్టు పోలీసు అధికారులు తెలిపారు.

ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలి : కేటీఆర్

ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తే ప్రభుత్వం సమాధానం చెప్పకుండా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై దాడులు, అరెస్టులకు పాల్పడుతోందని కేటీఆర్ ఆరోపించారు. బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ వద్ద ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించిన తీరును ఖండించారు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, మహిళలకు రూ.2,500, ఆడపిల్లలకు స్కూటీలు వంటి హామీలు ఏమయ్యాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. హామీల అమలుపై అసెంబ్లీలో ప్రశ్నించాలని కేసీఆర్ తమకు సూచించారని తెలిపారు. సోమవారం అసెంబ్లీలోకి వెళ్లకుండా అడ్డుకున్నారని, మంగళవారం కేసీఆర్‌ను కలిసేందుకు ఎర్రవెల్లి వెళ్తుంటే అడ్డుకున్నారని విమర్శించారు. రానున్న రోజుల్లో ప్రజలే ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారన్నారు.

పొగ తాగకపోయినా బలవుతున్నారు!



న్యూఢిల్లీ: భారత్‌లో పరోక్ష ధూమపాన మరణాలు 1990తో పోలిస్తే 2003 నాటికి 50శాతం మేరకు పెరిగాయి. 2023లో భారత్‌లో 44.4 కోట్ల మంది పరోక్ష ధూమపానానికి గురైనట్లు ప్రపంచవ్యాప్త విశ్లేషణ వెల్లడించింది. ఆరోగ్యపరంగా పిల్లలకు ఇది గణనీయమైన ముప్పును కలిగిస్తున్నది. 1990లో పరోక్ష ధూమపానానికి గురైన వారి సంఖ్య 37.5 కోట్లుగా ఉండగా, 2023 నాటికి అది 44.4 కోట్లకు పెరిగిందని లాన్సెట్ పబ్లిక్ హెల్త్ జర్నల్‌లో ప్రచురితమైన విశ్లేషణ తెలియజేసింది.గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజ్'(జీబీడీ) 2023 సెకెండ్ హ్యాండ్ స్మోక్ కొలాబరేషన్'గా ఏర్పడిన అంతర్జాతీయ పరిశోధకుల బృందం 204 దేశాల్లో పరోక్ష ధూమపానానికి గురయ్యే స్థాయి, దాని వల్ల కలిగే వ్యాధుల భారాన్ని అంచనా వేసింది. భారత్‌లో 1990లో పరోక్ష ధూమపానం కారణంగా నమోదైన మరణాలు 2,17,700 కాగా, 2023లో అవి 3,25,600కు పెరిగాయి. పరోక్ష ధూమపానానికి గురికావడం వల్ల గుండె, శ్వాసకోశ సంబంధిత సమస్యలు సహా పలు వ్యాధుల ముప్పు పెరుగుతుందని ఢిల్లీకి చెందిన ప్రముఖ వైద్యురాలు నీతూజైన్ 'పీటీఐ'కి తెలిపారు.

బ్రిక్స్‌లో భారత్ కొత్త ఎజెండా



న్యూఢిల్లీ

వాణిజ్యం నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)వరకు బ్రిక్స్ వేదికగా భారత్ తన ఎజెండాను ప్రపంచం ముందు పెట్టేందుకు సిద్ధమవుతోంది. బ్రిక్స్ కూటమికి 2026లో అధ్యక్షత వహిస్తున్న భారత్ ఈనెల 12, 13 తేదీల్లో ఢిల్లీలో 18వ శిఖరాగ్ర సదస్సును నిర్వహించనుంది. ఈ సదస్సులో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, టెక్నాలజీ, ఇంధనం, వాతావరణం, అంతర్జాతీయ పాలనలో మార్పులపై కీలక చర్చలు జరపనుంది. అదే సమయంలో బిల్డింగ్ ఫర్ రెసిలియన్స్, ఇన్నోవేషన్, కోఆపరేషన్ అండ్ సస్టెయినబిలిటీ అనే థీమ్‌ను భారత్ ఎంచుకుంది. సంక్షోభాలను తట్టుకునే ఆర్థిక వ్యవస్థలు, కొత్త సాంకేతికత, దేశాల మధ్య సహకారం, సుస్థిర అభివృద్ధి, ఆ నాలుగు అంశాల చుట్టూ బ్రిక్స్ సదస్సును ముందుకు తీసుకెళ్లాలని భారత్ భావిస్తోంది. దీనికి హ్యూమానిటీ ఫస్ట్ అనే దృక్పథాన్ని జోడించింది.బ్రిక్స్‌లో భారత్ ప్రధానంగా ఆర్థిక సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని చూస్తోంది. సభ్య దేశాల మధ్య వాణిజ్యాన్ని పెంచడం, సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలను తగ్గించడం, అంతర్జాతీయ చెల్లింపులను సులభతరం చేయడం ఇందులో కీలకం. జాతీయ కరెన్సీల వినియోగాన్ని పెంచడం, సరిహద్దు చెల్లింపుల వ్యవస్థలను మరింత అనుసంధానం చేయడం వంటి అంశాలపై కూడా చర్చలు జరగనున్నాయి. ప్రపంచ వాణిజ్యంలో ఎదురవుతున్న భౌగోళిక, రాజకీయ సవాళ్ల నేపథ్యంలో సరఫరా గొలుసులను మరింత పటిష్టం చేయడం భారత్ ఎజెండాలో ముఖ్యమైన అంశం. అంతేకాక చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు కూడా బ్రిక్స్ సహకారం అందించాలనేది లక్ష్యం. ఇందుకోసం ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ విధానం, ఎంఎస్ఎంఈల కోసం ప్రత్యేక సహకార పోర్టల్ వంటి ప్రతిపాదనలను ముందుకు తెచ్చింది

మీ తల్లిని కాదు..నా తల్లిని అన్నారు

మొదటి తరువాయి

కలియుగ దుశ్శాసనుడిలా రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. గౌరవ సభ.. కౌరవ సభగా మారింది. ఆనాడు కౌరవులకు పట్టిన గతే రేపు.. కాంగ్రెస్ పార్టీకి పడుతుంది" అని తీవ్రంగా విమర్శించారు.

స్పీకర్ ప్రసాద్ కుమార్ జోక్యం చేసుకుని.. హరీశ్‌రావు వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపారు. "మహిళా సభ్యులంటే సభతో పాటు నాకు కూడా గౌరవం ఉంది. మీరు చెబితే నేను వినట్లేదా.. ఎందుకంత ఆవేశం. మీకు కాదు ఆవేశం.. నాకు ఉండాలి. నీ తల్లిని అనలేదు.. నా తల్లిని అన్నారు" అని భావోద్వేగానికి గురయ్యారు. సబితా ఇంద్రారెడ్డి, సునీత, కోవా లక్ష్మి పట్ల తనకు కూడా గౌరవం ఉందన్నారు. నాకున్న ఎనిమిది మంది అక్కా చెల్లెళ్లతో పాటు వారు కూడా తన సోదరీమణులేనని పేర్కొన్నారు. మహిళా సభ్యులపై దురుసు ప్రవర్తనకు సంబంధించి నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామని స్పీకర్ స్పష్టంచేశారు.శాసనసభ వ్యవహారాల మంత్రి డి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... మహిళా సభ్యులపై జరిగిన ఘటనపై రిపోర్ట్ ఇవ్వాలని స్పీకర్ పోలీసులను ఆదేశించారని వివరించారు. మహిళల పట్ల గౌరవం మాకూ ఉందన్నారు. తప్పు జరిగితే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. స్పీకర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే బీఆర్ఎస్ సభ్యులు ఎందుకు ఖండించలేదని నిలదీశారు. స్పీకర్‌ను బెదిరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సభను ఎలా నడపాలనే అంశంపై బెదిరింపు ధోరణిలో మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ ఇలా చేయొద్దు.. అలా చేయొద్దు అని చెప్పడానికి వాళ్లెవరు..?అని ప్రశ్నించారు. అనుకుంటే.. భావిస్తే ఏంటి.. వీడియోల్లో స్పష్టంగా కనిపిస్తోంది కదా?అని హరీశ్‌రావును ఉద్దేశించి ప్రశ్నించారు... మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడిపై నివేదిక ఇవ్వాలని స్పీకర్ ఆదేశించారు.. స్పీకర్‌పై జరిగినదాన్ని పక్కనపెట్టాలని చెప్పటంతోనే ఆ ఘటనను వీరు ఎంత లైట్‌గా తీసుకుంటున్నారో అర్థమవుతుందని చెప్పారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా పోలీసుల ముందు బట్టలు విప్పాల్సిన అవసరమేంటని బీఆర్ఎస్ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ ను దూషించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సోమవారం అసెంబ్లీ గేట్ దగ్గర మహిళా ఎమ్మెల్యేలను ముందు పెట్టింది ఎవరూ.. మహిళా పోలీసుల ముందు బట్టలు విప్పింది ఎవరని ప్రశ్నించారు. స్పీకర్‌ను ఆయన తల్లిని దూషించి ఇప్పుడు లేదని దబాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులపై దాడులు చేయడం సబబేనా అనినిలదీశారు. అసెంబ్లీలో రూల్ తెచ్చిందే మీరు.. మీరే పాటించరా అని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లకారం భాషతో సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇక, తమ చీర లాగారు.. కొట్టారని బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు చెబుతున్నారు.. నిజంగా మహిళా సభ్యులపై దాడి జరిగితే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై కూడా కేసులు పెడతామని చెప్పారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ స్పీకర్‌ను అవమానిస్తే సహించబోమన్నారు. ముందు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఆ వ్యాఖ్యలపట్ల వారికి కనీస పశ్చాత్తాపమే లేదన్నారు. స్పీకర్ పదవిని అవమానించడం అంటే రాజ్యాంగ వ్యవస్థనే అవమానించడమన్నారు. మహిళా ప్రజాప్రతినిధులు మాకు కూడా సోదరీమణులే.. వారిపై దాడిని ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించమని చెప్పారు.

కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. ఎమ్మెల్యేపై చర్యలకు బీఆర్ఎస్ ఫిర్యాదు

ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు వినతి



దేవరకద్ర: సెప్టెంబర్ 8 మహాప్రభ

దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసీఆర్)పై షాద్‌నగర్ ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలపై బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఎమ్మెల్యేపై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దేవరకద్ర మండల బీఆర్ఎస్ నాయకులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిపై అవమానకరంగా, అభ్యంతరకరంగా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధి పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు.

ఎమ్మెల్యేపై తక్షణమే కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని, అలాగే ఎమ్మెల్యే పదవి, పార్టీ సభ్యత్వం రద్దు చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు హుందాతనంతో వ్యవహరించాలని, రాజకీయ విమర్శలు విధానాలకే పరిమితం కావాలని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ కార్యకర్తలు రమా శ్రీకాంత్ యాదవ్ మాజీ ఎంపీపీ. పిఎసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి. కొండారెడ్డి. పి ఎస్ సి ఎస్ చైర్మన్ నాగారం రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ కోట్ల భాస్కర్ రెడ్డి. దేవరకద్ర మున్సిపల్ కౌన్సిలర్ 11వ వార్డు రాధా కొండల్. మధుసూదన్ రెడ్డి గుంతపల్లి అంజి చంటి యాదయ్య ఎండి మహబూబ్ మెకానిక్ అంజి బాలు శివ నాగరాజు కే రాజు పలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

గురువుకు ఘన గౌరవం! ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

- ప్రభుత్వ బడుల్లోనే పిల్లలను చేర్పించాలి

- అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా. సతీష్ యాదవ్



వనపర్తి సెప్టెంబర్ 8:(మహాప్రభ)

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర కీలకమని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా. సతీష్ యాదవ్ అన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన జీ. విష్ణు (ఎస్.ఏ, వెలుగొండ), ఎస్. శివ (ఎస్.ఏ, సవాయిగూడెం)లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ..... తల్లిదండ్రుల తర్వాత గురువుకే సమాజంలో అత్యున్నత స్థానం ఉందన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు మరింత బాధ్యతతో పనిచేయాలనే స్ఫూర్తిని కలిగిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో గోపాలకృష్ణ, విజేత రాములు, చంద్రశేఖర్, సుజిత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మ దహనం

- వనపర్తి ఎన్ ఎస్ యు ఐ!!



వనపర్తి సెప్టెంబర్ 8 (మహాప్రభ)

తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్, దళిత రత్నం, గడ్డం ప్రసాద్ కుమార్‌లి పై అసెంబ్లీ వెలుపల టిఆర్ఎస్ పార్టీ నాయకుడు, ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అత్యంత అభ్యంతరకర, అవమానకర వ్యాఖ్యలను నిరసిస్తూ వనపర్తి జిల్లా ఎన్ ఎస్ యు ఐ శ్రీకాంత్‌లి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో టిఆర్ఎస్ పార్టీ నాయకుల దిష్టిబొమ్మను దహనం చేసి తీవ్ర నిరసన వ్యక్తం చేయడం జరిగింది. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవిలో ఉన్న అసెంబ్లీ స్పీకర్ ని, ఒక దళిత నాయకుడిని ఉద్దేశించి టిఆర్ఎస్ నేతలు ఉపయోగించిన అసభ్యకర భాష సభ్య సమాజం తలదించుకునేలా ఉంది. అణగారిన వర్గాల నాయకులు ఉన్నత పదవుల్లో కొనసాగడాన్ని ఓర్వలేక టిఆర్ఎస్ నాయకులు తమ అహంకారాన్ని, దళిత వ్యతిరేకతను బయటపెట్టుకుంటున్నారు. స్పీకర్ వ్యవస్థను, ఒక దళిత బిడ్డ గౌరవాన్ని భంగపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం.

ఎన్ ఎస్ యు ఐ డిమాండ్లు

– స్పీకర్ పై, వారి కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధుని టిఆర్ఎస్ పార్టీ తక్షణమే బేషరతుగా సస్పెండ్ చేయాలి.

– తెలంగాణ సమాజానికి, దళిత జాతికి టిఆర్ఎస్ అధిష్టానం బహిరంగ క్షమాపణలు చెప్పాలి.

– రాజ్యాంగ వ్యవస్థలను అవమానించేలా ప్రవర్తించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి.

దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఎలాంటి ప్రయత్నాలనైనా కాంగ్రెస్ పార్టీ, ఎన్ ఎస్ యు ఐ తీవ్రంగా తిప్పికొడుతుంది. టిఆర్ఎస్ నాయకులు తమ వైఖరిని మార్చుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమం లో బీ. శ్రీకాంత్ ,ఎంజీ నబెల్ , అనిల్ , నరేష్ , రాజేష్ , నటేష్ , శ్రీకాంత్ చారి , జునైద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఎకరాకు రూ.30 లక్షల పరిహారం ఇవ్వాలి

-డిండి ప్రాజెక్టు భూసేకరణపై రైతుల ఆవేదన.

దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 8 (మహాప్రభ)

దేవరకొండ జిల్లా నల్గొండ చింతపల్లి మండలంలో డిండి ప్రాజెక్టులో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.30 లక్షల పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. మంగళవారం చింతపల్లి మండల కేంద్రంలో రైతులు ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు రైతులు తమ సమస్యలను వివరించారు. తమ విలువైన వ్యవసాయ భూములను ప్రభుత్వం భూసేకరణ పేరుతో తీసుకుంటోందని, అయితే తగిన పరిహారం అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు కేవలం రూ.5.15 లక్షలు మాత్రమే చెల్లించేందుకు అధికారులు ప్రతిపాదిస్తున్నారని రైతులు ఆరోపించారు. మండల



కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఎకరం భూమి విలువ సుమారు రూ.కోటి వరకు ఉందని, అలాంటి పరిస్థితుల్లో కేవలం రూ.5.15 లక్షల పరిహారం ఇవ్వడం తమకు తీవ్ర నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు.

ప్రాజెక్టు కోసం భూములు కోల్పోతున్న రైతుల కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మార్కెట్ విలువకు అనుగుణంగా న్యాయమైన పరిహారం అందించాలని వారు కోరారు. భూమినే నమ్ముకుని జీవిస్తున్న రైతులకు తగిన పరిహారం ఇవ్వకుండా భూములు తీసుకుంటే తమ జీవనోపాధి. దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే రైతులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని, ఎకరాకు రూ.30 లక్షల పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించకపోతే భవిష్యత్‌లో ఆందోళనలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు నట్వ గిరిధర్, వెంకట్ రెడ్డి, ఎల్లంకి అశోక్ , కొలుకులపల్లి కొండల్, బి రాములు, ఆకుల శ్రీనివాస్, వెంకటయ్య, వీరయ్య, సుధాకర్. తదితరులుపాల్గొన్నారు.

హరీష్ రావు, కేటీఆర్‌ది రౌడీల్లా వ్యవహరిస్తున్నారు..

-మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్

వనపర్తి సెప్టెంబర్ 8 (మహాప్రభ)

అసెంబ్లీ సాక్షిగా బిఆర్ఎస్ నాయకులు హరీష్ రావు, కేటీఆర్ వీధి రౌడీలా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. మంగళవారం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, వనపర్తి డిసిసి చీఫ్ శివసేనరెడ్డి ఆదేశాల మేరకు అంబేద్కర్ చౌరస్తాలో భారీ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... అసెంబ్లీ నియమావళికి విరుద్ధంగా నల్ల టీషర్టులతో నిరసన వ్యక్తం చేయడం, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగ విలువలకు విరుద్ధమని మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజాస్వామ్యానికి ఆలయంగా భావించే శాసనసభలోనే నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రతిపక్షానికి నిరసన తెలిపే హక్కు ఉందని, అయితే సభా గౌరవాన్ని దిగజార్చేలా వ్యవహరించే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు.



స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధు, నవీన్‌లపై పార్టీ అధిష్టానం తక్షణమే చర్యలు తీసుకుని బర్తరఫ్ చేయాలని శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ నాయకుల తీరును ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. పదవులు, రాజకీయ ప్రాబల్యం శాశ్వతం కాదని.. రాజ్యాంగ సంస్థల గౌరవాన్ని కాపాడటం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలకు నిజంగా ప్రజాబలం ఉంటే సభలో గందరగోళం సృష్టించడం, వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకుని ప్రజల్లోకి వచ్చి తమ విధానాలను వివరించాలని సవాల్ విసిరారు. స్పీకర్‌కు క్షమాపణ చెప్పకుండా మొండిగా వ్యవహరిస్తే గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. రాజ్యాంగ పదవులను, ప్రజాస్వామ్య వ్యవస్థను కించపరిచే ఏ ప్రయత్నాన్నీ సహించేది లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు తమ తీరును మార్చుకుని ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని, లేకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, కాంగ్రెస్ పార్టీ అధికారం ప్రతినిధి కోళ్ల వెంకటేష్,జనార్దన్ సాగర్, పట్టణ అధ్యక్షులు కదిరే రాములు, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకిరాము, ద్యారాపోగు శ్రీను, లోకెన్సిలర్లు పరుశురాం, క్రాంతికుమార్ గౌడ్, పీతంబర్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏత్తం రవి, మండల అధ్యక్షులు వెంకటస్వామి, నరహరి, మాజీ పాకనాటి కృష్ణ, ఎల్ఐసి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్, శ్రీనివాసు, ఎండి బాబా,

రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా తూప్రాన్ హైస్కూల్ టీచర్ చందర్ రావుకు ఘన సన్మానం

-రవీంద్రభారతిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా టీచర్స్ హానరింగ్ కార్యక్రమం

-తూప్రాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోషల్ టీచర్ చందర్ రావును సత్కరించిన లయన్స్ గవర్నర్ డాక్టర్ విజయలక్ష్మి

హైదరాబాద్, సెప్టెంబర్ 8, (మహాప్రభ)

తూప్రాన్ లయన్స్ క్లబ్‌కు గర్వకారణంగా నిలిచిన తూప్రాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోషల్ టీచర్ చందర్ రావు సార్ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడంతో ఆయనను హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక రవీంద్రభారతిలో మంగళవారం ఘనంగా సన్మానించి సత్కరించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో లయన్స్ గవర్నర్ లయన్ డాక్టర్ ఎం. విజయలక్ష్మి చేతుల మీదుగా చందర్ రావుకు ఘన సత్కారం అందించారు.

ఉపాధ్యాయ వృత్తికి విశిష్ట సేవలందిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి గౌరవించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై రవీంద్రభారతిలో లయన్స్ గవర్నర్ చేతుల మీదుగా సత్కారం అందుకున్న చందర్ రావుకు తూప్రాన్ లయన్స్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఎంపికైన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సన్మానించారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

కార్యక్రమం ఉదయం స్వాగత నృత్యంతో ప్రారంభమైంది. శ్రీమతి సాగి మేధా రావు శాస్త్రీయ నృత్యంతో అతిథులకు స్వాగతం పలికారు. అనంతరం లయన్ రమేష్ బాబు పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ విశేషంగా



ఆకట్టుకుంది. శ్రీమతి మేధా రావు ప్రదర్శించిన శివాష్టకం నృత్యం ప్రేక్షకులను అలరించింది. ఈ కార్యక్రమంలో లయన్ కె. రమేష్ బాబు, డీఎస్ టీచర్స్ హానరింగ్ కార్యక్రమం, డీసీటి సుజాత, డీసీఎస్ రామ్ మనోహర్, డిస్ట్రిక్ట్ మెంటర్ నాగరాజు, పీడీజీ సూర్యరాజ్, ఎండీ ఎఫ్‌డబ్ల్యూసీ సునీత ఆనంద్, సెకండ్ వీడీజీ టి. పద్మావతి, ఫస్ట్ వీడీజీ డి. నరసింహరాజు, ఎండీ జీఎంటీ పి. బసవేశ్వరరావు, డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎం. విజయలక్ష్మి, ఎంసీసీ ఎ. అమర్‌నాథ్ రావు, ముఖ్య అతిథి పీఐడీ బాబు రావు తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు ఫ్లాగ్ ఇన్వోకేషన్‌ను డి.సి.టి జీఆర్ సుజాత నిర్వహించగా, ప్రముఖుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కె. రమేష్ బాబు స్వాగత ప్రసంగం చేశారు. టెట్ ఉపాధ్యాయులకు ప్రత్యేక సన్మానం ఈ సందర్భంగా టెట్ (2ఙు) పరీక్షకు హాజరైన ఉపాధ్యాయులను ఒకే బ్యాచ్‌గా ప్రత్యేకంగా సన్మానించారు. అనంతరం పలువురు లయన్స్ ప్రతినిధులు ఉపాధ్యాయులను ఉద్దేశించి సందేశాలు అందించారు.

పీడీజీ జీఆర్ సూర్యరాజ్, ఎండీ ఎఫ్‌డబ్ల్యూసీ సునీత ఆనంద్, సెకండ్ వీడీజీ టి. పద్మావతి, ఫస్ట్ వీడీజీ డి. నరసింహరాజు, ఎండీ జీఎంటీ పి. బసవేశ్వరరావు సందేశాలు అందించారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎం. విజయలక్ష్మి ప్రసంగించి ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఎంసీసీ ఎ. అమర్‌నాథ్ రావు కూడా ఉపాధ్యాయులను అభినందిస్తూ మాట్లాడారు. ముఖ్య అతిథి పీఐడీ బాబు రావు ప్రసంగించారు.

చందర్ రావుకు ప్రత్యేక గౌరవం

ప్రాంతాల వారీగా నిర్వహించిన టీచర్స్ హానరింగ్ కార్యక్రమంలో తూప్రాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోషల్ టీచర్ చందర్ రావును రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన సందర్భంగా ప్రత్యేకంగా సన్మానించారు. లయన్స్ గవర్నర్ లయన్ డాక్టర్ ఎం. విజయలక్ష్మి చేతుల మీదుగా ఆయనకు సత్కారం అందడంతో తూప్రాన్ లయన్స్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, చందర్ రావు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సన్మానం అందుకున్న ఉపాధ్యాయుల తరపున ఒక ఉపాధ్యాయుడు, ఒక మహిళా ఉపాధ్యాయురాలు తమ స్పందనలను తెలియజేశారు. అనంతరం పీడీజీ ప్రతినిధిగా ఒకరు, జిల్లా మెంటర్ లయన్ నాగరాజు ఆధ్వర్యంలో అభినందనలు, సన్మాన కార్యక్రమాలు కొనసాగాయి. గత డీఎస్ టీచర్లకూ ఘన సత్కారం కార్యక్రమంలో గతంలో నిర్వహించిన డీఎస్ టీచర్స్ హానరింగ్ కార్యక్రమానికి సంబంధించిన ఉపాధ్యాయులను కూడా ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి గౌరవించడం సమాజానికి ఆదర్శమని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. డీసీఎస్ రామ్ మనోహర్ సౌభాగ్య కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ గీతంతో కార్యక్రమం ఘనంగా ముగిసింది.

ఇది ప్రజా పాలనా..?
ఎమర్జెన్సీ పాలనా..?

-కేసీఆర్‌పై దాడికి కుట్ర.. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల అక్రమ హౌస్ అరెస్టులు

-కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆగ్రహం



దేవరకొండ సెప్టెంబర్ 8(మహాప్రభ)
కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసుల తీరుపై దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అక్రమంగా హౌస్ అరెస్ట్‌లు చేస్తూ.. మరోవైపు ప్రతిపక్ష నేత కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం వైపు దాడికి వెళ్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలను పోలీసులు ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు.అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించాల్సిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గౌరారం వద్ద ఎందుకు కాపు కాస్తున్నారని, కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం వద్ద కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ఏం పని అని రమావత్ రవీంద్ర కుమార్ ప్రశ్నించారు. కవ్వంపల్లి సత్యనారాయణను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని నిలదీశారు.కేసీఆర్ పై దాడికి కంటైనర్లలో ఎమ్మెల్యేలు, కార్యకర్తలను తరలిస్తున్నా పోలీసులు చోద్యం చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష నేత ఇంటిపై దాడికి ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హింసను ప్రేరేపిస్తున్నారా అని నిలదీశారు.ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను హౌస్ అరెస్ట్‌లు చేయడం, అధికార పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలను మాత్రం స్వేచ్ఛగా వదిలేయడం ఏ విధమైన ప్రజాస్వామ్యమని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల నిరసనకు ఒక న్యాయం, అధికార పార్టీకి మరో న్యాయమా అని మండిపడ్డారు.ముఖ్యమంత్రి డైరెక్షన్‌లోనే కేసీఆర్ పై దాడికి కుట్ర జరుగుతోందని రమావత్ రవీంద్ర కుమార్ ఆరోపించారు. హోం శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో శాంతిభద్రతలను సర్వనాశనం చేస్తున్నారని విమర్శించారు. ప్రజా పాలన ముసుగులో పోలీసుల రాజ్యం నడుస్తోందని ధ్వజమెత్తారు.కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం వద్ద జరుగుతున్న పరిణామాలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నేతపై దాడికి కుట్ర జరుగుతున్నా ప్రభుత్వం, పోలీసులు పట్టించుకోకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమన్నారు.అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా వ్యవహరించడం మానుకోవాలని రమావత్ రవీంద్ర కుమార్ హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసుల ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

తెలంగాణ భాష దినోత్సవం సందర్భంగా మండల స్థాయి చదవడం రాయడం పోటీలు



పాపన్నపేట, సెప్టెంబర్ 8(మహా ప్రభ)
తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా పాపన్నపేటలో మండల స్థాయి లో ప్రాథమిక స్థాయి నుండి కళాశాల స్థాయి విద్యార్థుల కు చదవడం ,రాయడం ,వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సంధర్భంగా సభాధ్యక్షులు మహేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ యాస లో గొప్పతనం ఉందని ,మన భాష ను కాపాడుకోవాలని , పోటీల వల్ల విద్యార్థుల లో ప్రేరణ ఉంటుదని అన్నారు. మండల పరిధిలోని వివిధ పాఠశాల ల నుండి పెద్ద ఎత్తున విద్యార్థులు హాజరయ్యారు. ఈ పోటీలకు సమన్వయ కర్త గా అంజాగౌడ్ వ్యవహరించారు. చదవడం పోటీ లో సహస్ర (పొడిచన్ పల్లి)శ్రీవల్లి (గాజుల గూడెం)అక్షిత (ఎల్లాపూర్) శ్రీహిత(కొంపల్లి)అరిద్య (కుర్తివాడ) రాయడం పోటీలో భావన (పొడిచన్ పల్లి)నిశాంత్(దౌలా పూర్)వైష్ణవి(అరెపల్లి)మణి వర్షిత్(ఎల్లాపూర్)కే శ్రావ్య (శానాయి పల్లి) వ్యాస రచన పోటీలో నేహా (యూసుఫ్ పేట) వైష్ణవి(పాపన్నపేట)సహస్ర (అన్నారం) కళా శాల విభాగం వ్యాస రచన పోటీలో ఆలేఖ్య ప్రథమ స్థానం, ,వైష్ణవి ద్వీతీయ స్థానం, శిరీష తృతీయ స్థానం పొందారు. విజేతలకు మెమెంటోలు ,ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మంజీర విద్యా కళా వేదిక ప్రతినిధులు నవీన్ కుమార్ ,సురేష్ , శివ కుర్తివాడ ప్రధానోపాదాయులు శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు నాగరాజు , బాలరాజు ,పంతుల రాజు ,భూషణం , రాజ శేఖర్ ,ఎల్లం ,రమేష్, సురేష్ సాయి సిరి ,,విశ్వనాథ్ , యాదయ్య ,అనిల్ ,మల్లేశం తదితరులు పాల్గొన్నారు

420 హామీలు అమలు చేయాలి..

-కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై పెద్దవంగరలో బీఆర్ఎస్ ధ్వజమెత్తింది

-ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్

-డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రం సమర్పించిన బీఆర్ఎస్ నాయకులు





పెద్దవంగర, సెప్టెంబర్ 8 (మహాప్రభ):
ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దవంగర మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రం సమర్పించి ప్రభుత్వ వైఖరిని నిరసించారు.
ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. హామీల అమలును పక్కనబెట్టి ప్రజల దృష్టి మరల్చే రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఎమ్మెల్యేలపై దాడులు, మహిళా ఎమ్మెల్యేల పట్ల అనుచిత వ్యవహారం జరుగుతుండటం బాధాకరమని పేర్కొంటూ అలాంటి ఘటనలను తీవ్రంగా ఖండించారు.
ఈ నిరసన కార్యక్రమంలో మాజీ పాలకుర్తి దేవస్థాన చైర్మన్ వి. రామచంద్రయ్య శర్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, శ్రీరామ్ సుధీర్, రసాల సమ్మయ్య, మండల ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్నతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా?

- బీజేపీ దేవరకొండ మండల ఉపాధ్యక్షులు కడ్తాల బాలస్వామి



దేవరకొండ సెప్టెంబర్ 8 (మహాప్రభ)
కాంగ్రెస్ ప్రభుత్వం తన 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని భారతీయ జనతా పార్టీ దేవరకొండ మండల ఉపాధ్యక్షులు కడ్తాల బాలస్వామి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలపై, ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీస్తున్న బీజేపీ నేతలను అరెస్టు చేయడం ప్రభుత్వ అనాలోచిత విధానాలకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్షాల హక్కు అని, ప్రజల సమస్యలపై పోరాడటం తమ బాధ్యత అని స్పష్టం చేశారు. పాలనలోని లోపాలను ఎత్తిచూపుతున్న బీజేపీ గొంతును నిర్బంధాలు, అరెస్టులతో అణచివేయాలని చూస్తే అది ఎప్పటికీ సాధ్యం కాదన్నారు.
"అరెస్టులు చేయవచ్చు.. కానీ మా ప్రశ్నలను ఆపలేరు. అడ్డంకులు సృష్టించవచ్చు.. కానీ ప్రజా పోరాటాన్ని ఆపలేరు" అని బాలస్వామి తేల్చిచెప్పారు. ప్రజల పక్షాన, ప్రజా సంక్షేమం కోసం భారతీయ జనతా పార్టీ పోరాటం మునుముందు కూడా మరింత ఉధృతంగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

గాజుల అభినవ్ రాజు మృతి చాలా బాధాకరం

దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్





దేవరకొండ సెప్టెంబర్ 8 (మహాప్రభ)
దేవరకొండ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు తమ్ముడు గాజుల రాజేష్ కుమారుడు గాజుల అభినవ్ రాజు రోడ్డు ప్రమాదంలో మృతి చాలా బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం దేవరకొండ పట్టణంలో గాజుల అభినవ్ రాజు మృతదేహానికి రమావత్ రవీంద్ర కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ... చిన్న వయసులోనే గాజుల అభినవ్ రాజు మృతి చెందడం ఎంతో విషాదకరమని అన్నారు. ఆయన మృతి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, ఆత్మీయులకు తీరని లోటని పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ తరఫున, తన తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్, మండల అధ్యక్షులు. రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, కౌన్సిలర్ పొట్ట మధు,జనీబాబ,సత్తార్,తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లనరసింహా రెడ్డి కుమారుడు సుధీర్ రెడ్డి అకాల మరణం చెందడంచాలా బాధాకరం.



దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 8 (మహాప్రభ)
నల్గొండ జిల్లా దేవరకొండ మండలం పడ్మట్ పల్లి గ్రామానికి చెందిన సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహారెడ్డి కుమారుడు పల్లా సుధీర్ రెడ్డి అకాల మరణం చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.
ఆయన భౌతికకాయానికి బి ఆర్ ఎస్.రాష్ట్ర నాయకులు నేనవత్ కిషన్ నాయక్ మరియు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ శ్రద్ధాంజలిఘటించారు. పడ్మట్ పల్లిలోని ఆయన నివాసానికి చేరుకున్న నాయకులు, సుధీర్ రెడ్డి భౌతికకాయంపై పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం శోకతప్త హృదయంతో ఉన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ గాఢ సానుభూతిని తెలియజేశారు. సుధీర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్టసమయంలో పల్లా నర్సింహారెడ్డి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ మరియు బి ఆర్ ఎస్. సీనియర్ నాయకులు టి వి ఎన్ రెడ్డి మరియుప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు మరియు కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం నిర్వహణ



దేవరకొండ సెప్టెంబర్ 8 (మహా ప్రభ)
దేవరకొండ: మునగాల కొండల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), దేవరకొండలో జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్.) యూనిట్--I, యూనిట్--II ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి. కోటయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరాస్యత వ్యక్తిగత అభివృద్ధికే కాకుండా సమాజ ప్రగతికి కూడా ఎంతో కీలకమని అన్నారు. ప్రతి ఒక్కరికీ విద్యను అందించడంతో పాటు, విద్య ద్వారా సామాజిక చైతన్యాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అక్షరాస్యత ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి, నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు అక్షరాస్యతపై అవగాహన కల్పించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డ ఎన్ఎస్ఎస్ పి.వో -2 సి.లింగమయ్య, సి.వో.ఈ జి.లింగారెడ్డి, ఎన్ఎస్ఎస్ పి.వో -1 డాక్టర్ వి. మకట్లాల్, డాక్టర్ కె. రేణుక, ఏ.శ్రీను,వి. యాదయ్య,సీహెచ్. శ్రీనివాస్, కె.నాగరాజు,తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కి బహిరంగ క్షమాపణ చెప్పాలి

ఎం.ఎల్.సి. తాత మధు ఇంటినిముట్టడిస్తాం



దేవరకొండ సెప్టెంబర్ 8 (మహాప్రభ)
సెప్టెంబర్ 8 సోమవారం రోజు ఎం.ఎల్.సి.తాత మధు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని ముదిగొండ ఎల్లేష్ మాదిగ అన్నారు,భారతదేశప్రజాస్వామ్యంలో అత్యున్నతమైన పదవి ఏదైనా ఉంది అంటే అది అసెంబ్లీ స్పీకర్ పదవి అలాంటి పదవిలో ఉన్న ఒక దళిత బిడ్డ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ని ఎమ్మెల్సీ తాత మధు ఇష్టమొచ్చినట్టు మాట్లాడడం సరైన సమంజసం కాదన్నారు, నేటి భారతావనిలో ఉన్నత స్థానంలో ఉన్న దళిత బిడ్డలకే రక్షణ లేకపోతే ఎలా అని ఖండించారు, భారతదేశంలో ఉన్న దళిత సమాజాన్ని కించపరిచే విధంగా తాత మాధు వాక్యాలు ఉన్నాయని అన్నారు, ఎమ్మెల్సీ తాత మధు పై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, 24 గంటల్లో తాత మధు తెలంగాణ స్పీకర్ కి బహిరంగ క్షమాపణ చెప్పకపోతే ఎమ్మెల్సీ తాత మధు ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం. సుజాత



గాంధారి, సెప్టెంబర్ 8(మహాప్రభ):
ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గాంధారి మండలానికి చెందిన ఉపాధ్యాయురాలు ఎం. సుజాత జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. గాంధారి మండలం కేంద్రంలో దుర్గానగర్ ఎంపీపీఎస్ పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు ఎం. సుజాతకు, మండల విద్యాధికారి శ్రీహరి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయరాలు యస్. సుజాత, కలిసి సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు పి. నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ పెన్షనర్స్ సేవాసధనంలో కార్యదర్శి అంకం చంద్రమౌళి జన్మదిన వేడుక



దేవరకొండ సెప్టెంబర్ 8 (మహాప్రభ)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల (సంఘం)సేవాసాధనంలో ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి 72వ పుట్టినరోజు వేడుక సందర్భంగా కార్యవర్గం వారిని శాలువతో కిరీటంతో సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా సహ అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, కోశాధికారి పంగనూరు లింగయ్య, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఇజాక్, పడమటి శాంతకుమారి, జిల్లా ఉపాధక్షులు కంచర్ల నారాయణ రెడ్డి మాట్లాడుతూ చంద్రమౌళి కార్యదర్శి సభ్యులతో, కార్యవర్గం వారితో ఎంతో కలివిడిగా, శౌమ్యగా మాట్లాడుతూ సమస్యలను పరిస్కారం చేసేవాడు అని కొనియాడినారు, ఈ సందర్భంగా కార్యదర్శి అంకం చంద్రమౌళి మాట్లాడుతూ పెద్దలు, సభ్యులు నాపై చూపించిన ప్రేమకు కృతజ్ఞతలు తెలియజేసినారు. అనంతరం స్వీట్స్ పంచి, తేనిరు అందజేడినారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య,కార్యనిర్వక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్,కార్యవర్గం సభ్యులు ముసిని వీరయ్య, మోటమర్రి పురుషోత్తం, సపావత్ నందులాల్, బొలుసాని సత్యనారాయణ, అలంపల్లి శ్రీనివాసులు,మహమ్మద్ మౌలాన, బూరుగు లోకేష్, వనం పులిరాజు, ఎచ్చా చంద్రయ్య, వనం బిక్షయ్య, సావిత్రమ్మ,గంధం వసంత తదితరులు పాలుగోని శుభాకాంక్షలు తెలియజేసినారు

చోలేటి భాస్కర చారి మృతి బాధాకరం

-- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ సెప్టెంబర్ 8 (మహాప్రభ)

దేవరకొండ మాజీ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు చోలేటి భాస్కర చారి మృతి బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం దేవరకొండలో చోలేటి భాస్కర చారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.. భాస్కర చారి స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా సమాజ సేవలో తనవంతు కృషి చేశారని, ఆయన మృతి స్వర్ణకార సంఘానికి, కుటుంబ సభ్యులకు తీరని లోటని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, భగవంతుడు కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. ఆయన వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు, నీల రవికుమార్, కౌన్సిలర్ కేతావత్ రుప్లా నాయక్,నల్లగాసు నవీన్, జమీర్ బాబా,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 12న చలో నకిరేకల్" సాధక్ సమావేశం

-జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోర్ర చందు నాయక్





దేవరకొండ సెప్టెంబర్ 8(మహాప్రభ)

సెప్టెంబర్ 12న జరిగే 'చలో నకిరేకల్' సాధకుల సమావేశాన్ని జయప్రదం చేయండి: జనసేన పార్టీ నాయకులు దేవరకొండ నియోజకవర్గం

సెప్టెంబర్ 12వ తేదీన మేకల సతీష్ రెడ్డి సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన "చలో నకిరేకల్" సాధకుల సమావేశానికి సంబంధించిన కార్యక్రమ పోస్టర్లను గురువారం జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఘనంగా ఆవిష్కరించారు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోర్ర చందు నాయక్, కొత్తగూళ్ల నరేష్, మరియు కాటేపాక నవీన్ ముఖ్య అతిథులుగా పాల్గొని పోస్టర్లను విడుదల చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సాధకుల సమస్యల సాధనకై, వారి హక్కుల పరిరక్షణకై మేకల సతీష్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న ఈ "చలో నకిరేకల్" పిలుపుకు ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని కోరారు 12వ తేదీన జరిగే ఈ సాధకుల మహా సమావేశానికి ప్రజలు, నాయకులు, కార్యకర్తలు మరియు సాధకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజవంతం చేయాలని పిలుపునిచ్చారు హక్కుల పోరాటంలో సాధకులకు జనసేన పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని, ఈ సమావేశం ద్వారా సాధకుల గళాన్ని బలంగా వినిపిస్తామని నాయకులు స్పష్టం చేశారు

కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.



దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 8 (మహాప్రభ)

చింతపల్లి మండలం లో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఫామ్‌హౌస్ పై కాంగ్రెస్ నాయకులు దాడికి పాల్పడిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ చింతపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ విభేదాలు సహజమే అయినప్పటికీ,వ్యక్తిగత దాడులకు పాల్పడటం,మాజీ ముఖ్యమంత్రి నివాసంపై దాడికి ప్రయత్నించడం పూర్తిగా అప్రజాస్వామికమని ఆయన అన్నారు.ఇలాంటి చర్యలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు.రాజకీయ కక్ష సాధింపు చర్యలకు స్వస్తి పలికి, రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై జరిగిన దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా రాజకీయాలు చేయాల్సిన అవసరం ఉందని, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై ఎలాంటి దాడులకు పాల్పడినా పార్టీ తరఫున చట్టపరంగా పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్ నగర్ శాసనసభ్యులు కె.శంకరయ్య పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,ధేన్యతండ గ్రామ సర్పంచ్ రమావత్ కొండల్ నాయక్,సిమర్ల శ్రీను యాదవ్,దండేటికార్ ప్రసాద్,దాస్ నాయక్, వింజమూరి అబ్బయ్య,నల్ల శంకర్,చందర్ నాయక్,ధన్ రాజ్,ఆరెకంటి జంగయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలి

మండపాల నిర్వాహకులకు పెద్దవంగర పోలీసుల అవగాహన సమావేశం





పెద్దవంగర, సెప్టెంబర్ 8 (మహాప్రభ)

రాబోయే వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించే లక్ష్యంతో పెద్దవంగర పోలీస్ స్టేషన్‌లో మంగళవారం గణేష్ మండపాల నిర్వాహకులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గత ఏడాది మండపాలు ఏర్పాటు చేసిన నిర్వాహకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ గణేష్ మండపం ఏర్పాటు చేసే ప్రతి నిర్వాహకుడు తెలంగాణ పోలీస్ శాఖ రూపొందించిన ఆన్‌లైన్ పోర్టల్‌లో ఇంటిమేషన్ ఫారాన్ని తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. వినాయకుడి ఆగమనం, నిమజ్జన ఊరేగింపుల సమయంలో ఎలాంటి పరిస్థితుల్లోనూ డీజే సౌండ్ సిస్టమ్‌లకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. మండపాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఎప్పటికప్పుడు కనీసం ముగ్గురు నిర్వాహకులు అక్కడ అందుబాటులో ఉండాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా మండపాలకు విద్యుత్ కనెక్షన్‌ను విద్యుత్ శాఖ అనుమతితోనే తీసుకోవాలని తెలిపారు. అలాగే నిమజ్జన ఊరేగింపు సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపడం, అల్లర్లకు పాల్పడడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో, పోలీసు శాఖ సూచనలను పాటిస్తూ నిర్వహించాలని పెద్దవంగర ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

ప్రజా వికాస ర్యాలీ విజయవంతం





దేవరకొండ సెప్టెంబర్ 8 (మహాప్రభ)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా వికాస ర్యాలీవిజయవంతంగా జరిగింది. దేవరకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (మార్కెట్ యార్డు) నుంచి బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు సాగిన భారీ ర్యాలీలో 5 వేల బైకులు, 11 వేల మందికి పైగా నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు. భారీ జనసందోహంతో దేవరకొండ పట్టణం కాంగ్రెస్ శ్రేణుల నినాదాలతో మార్మోగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. "దేవరకొండలో కనిపించిన ఈ జనసంద్రం కాంగ్రెస్ ప్రజా పాలనకు ప్రజలు ఇచ్చిన మద్దతుకు నిదర్శనం. ఇది కేవలం బైక్ ర్యాలీ కాదు.. వెయ్యి రోజుల పాలనలో చేసిన అభివృద్ధికి ప్రజల ముందుంచిన అభివృద్ధి నివేదిక.



మా దగ్గర మాటలు మాత్రమే కాదు.. పనులు, గణాంకాలు, రికార్డులు ఉన్నాయి" అన్నారు

దేవరకొండ నియోజకవర్గంలో రూ.369 కోట్ల రైతు రుణమాఫీ జరిగిందని తెలిపారు. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించామని చెప్పారు.

ఎస్ఎల్బీసీ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వేగవంతం చేసి చివరి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యమన్నారు.

నియోజకవర్గంలో 15 వేల కొత్త రేషన్ కార్డులు అందించామని, ప్రతి యూనిట్‌కు నెలకు 6 కిలోల సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు.

అలాగే 32,127 కుటుంబాలకు గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌లి అందుతోందని, దాదాపు 3 వేల ఇందిరమ్మ ఇళ్లు పూర్తయి గృహప్రవేశాలకు సిద్ధంగా ఉన్నాయని అన్నారు

మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, దేవరకొండ డిపో పరిధిలో ఇప్పటివరకు రూ.156 కోట్లు ఆర్టిసి.చెల్లించారని తెలిపారు.

252 కిలోమీటర్ల రోడ్లు.. రూ.422 కోట్ల అభివృద్ధి పనులు చేశామని అన్నారు

"పదేళ్లు అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్. నాయకులు ప్రజలకు చేసిన పనులపై సమాధానం చెప్పాలి. కేసీఆర్ ప్రజల మధ్య ఉండాల్సింది పోయి ఫాంహౌస్‌కు పరిమితమయ్యారు. కేటీఆర్, హరీష్ రావులు గాలి మాటలు మాట్లాడుతున్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు" అని అన్నారు.

పోచారం గ్రామంలో రీ-సర్వే పనుల పరిశీలన

అధికారుల బృందం క్షేత్రస్థాయిలో తనిఖీ



పెద్దవంగర, సెప్టెంబర్ 8: (మహాప్రభ)

పెద్దవంగర మండలంలోని పోచారం గ్రామంలో చేపడుతున్న భూ రీ-సర్వే ప్రక్రియను ఉన్నతాధికారుల బృందం మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. భూ రికార్డుల ఖచ్చితత్వం, సర్వే పనుల పురోగతి, ప్రజలకు కల్పిస్తున్న సేవలపై అధికారులు సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ పరిశీలనలో మహబూబాబాద్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ) నితీష్, భూ సర్వే రికార్డుల శాఖ అదనపు డైరెక్టర్ శ్రీనివాస్, తొర్రూరు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే సురేందర్, పెద్దవంగర తహసీల్దార్ బి. వినోద్ కుమార్, సర్వేయర్ ఉపేందర్‌తో పాటు సర్వే సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు గ్రామంలో జరుగుతున్న రీ-సర్వే పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, భూ వివరాల నమోదులో పారదర్శకత ఖచ్చితత్వం పాటించాలని సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే సర్వే ప్రక్రియలో ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

పెద్దవంగరలో క్రీడోత్సాహం... ఎస్‌జీఎఫ్ఐ ఎంపికల్లో విద్యార్థుల సత్తా

జిల్లా స్థాయి పోటీల లక్ష్యంగా మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక



పెద్దవంగర, సెప్టెంబర్ 8 (మహాప్రభ)

2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన మండల స్థాయి ఎస్‌జీఎఫ్ఐ క్రీడాకారుల ఎంపికలు మంగళవారం పెద్దవంగర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్సాహంగా జరిగాయి. మండల పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి అండర్--14, అండర్--17 విభాగాల బాలబాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు.వివిధ క్రీడాంశాల్లో నిర్వహించిన ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తదుపరి జోనల్, జిల్లా స్థాయి పోటీల కోసం ఎంపిక చేశారు. పోటీల సందర్భంగా విద్యార్థుల్లో పోటీ స్ఫూర్తి, క్రమశిక్షణ, ఉత్సాహం స్పష్టంగా కనిపించాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్, మహబూబాబాద్ జిల్లా ఎస్‌జీఎఫ్ఐ కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు రానున్న జోనల్, జిల్లా పోటీల్లోనూ మెరుగైన ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఎంపికైన విద్యార్థులను అభినందించి విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు.

బిజినెస్

ఏటీఎంలో చిరిగిన నోట్లు వస్తే.. ఇలా మార్చుకోండి!



ఏటీఎం నుంచి నగదు తీసుకున్నప్పుడు చిరిగిన, పాడైన లేదా ఉపయోగించలేని నోట్లు రావడం అప్పుడప్పుడు జరుగుతుంటుంది. అయితే అలాంటి నోట్లు వస్తే ఏం చేయాలో తెలియక చాలామంది ఆందోళన చెందుతుంటారు. నిజానికి ఏటీఎం ద్వారా వచ్చిన చిరిగిన నోట్లను మార్చుకునేందుకు బ్యాంకును సంప్రదించే అవకాశం ఉంది. ఇందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మార్గదర్శకాలు ఉన్నాయి.

వెంటనే బ్యాంకును సంప్రదించాలి

ఏటీఎం నుంచి చిరిగిన నోట్లు వచ్చిన వెంటనే సంబంధిత బ్యాంకు శాఖను సంప్రదించడం మంచిది. బ్యాంకు అధికారులకు దరఖాస్తు ఫామ్ సమర్పించి, నగదు ఉపసంహరించిన తేదీ, సమయం, ఏటీఎం వివరాలు అందించాలి. అలాగే ట్రాన్సాక్షన్ స్లిప్ ఉంటే దానిని, లేదంటే నగదు ఉపసంహరణకు సంబంధించిన ఎస్ఎంఎస్ లేదా ఇతర లావాదేవీ వివరాలను చూపించాలి. బ్యాంకు అధికారులు అందించిన వివరాలను పరిశీలించిన అనంతరం నోట్లను ధ్రువీకరించి, నిబంధనల ప్రకారం వాటిని మార్చే ప్రక్రియ చేపడతారు. అందువల్ల ఏటీఎం నుంచి వచ్చిన చిరిగిన నోట్లను పారేయకుండా, వెంటనే సంబంధిత బ్యాంకును సంప్రదించడం ఉత్తమం.

వివరాలు తప్పనిసరి

నోట్ల మార్పిడి కోసం బ్యాంకుకు వెళ్లే సమయంలో ఏటీఎం లావాదేవీకి సంబంధించిన ఆధారాలను వెంట తీసుకెళ్లడం వల్ల ప్రక్రియ సులభమవుతుంది. ముఖ్యంగా ట్రాన్సాక్షన్ స్లిప్, మొబైల్‌కు వచ్చిన ఎస్ఎంఎస్, ఏటీఎం లొకేషన్, నగదు తీసుకున్న తేదీ, సమయం వంటి వివరాలు ఉపయోగపడతాయి.

పరిమితి ఉంటుంది

అయితే చిరిగిన నోట్ల మార్పిడికి కొన్ని పరిమితులు ఉంటాయి. ఒక వ్యక్తి 20 నోట్ల వరకు, మొత్తం రూ.5,000 వరకు మార్చుకునేందుకు అనుమతి ఉంటుందని పేర్కొంటున్నారు. అంతకంటే ఎక్కువ మొత్తంలో నోట్లు ఉంటే సంబంధిత బ్యాంకు నిబంధనల ప్రకారం తదుపరి ప్రక్రియ ఉంటుంది. కాబట్టి ఏటీఎం నుంచి చిరిగిన లేదా పాడైన నోట్లు వచ్చినప్పుడు వాటిని చెల్లవని భావించి పక్కన పెట్టేయాల్సిన అవసరం లేదు. లావాదేవీకి సంబంధించిన ఆధారాలను భద్రపరచుకుని, వీలైనంత త్వరగా సంబంధిత బ్యాంకు శాఖను సంప్రదిస్తే నిబంధనల ప్రకారం పరిష్కారం పొందవచ్చు.

భారీగా పెరిగిన కాపర్ ధర

హైదరాబాద్:

బంగారం, వెండి ధరలు పెరుగుతున్న వేళ.. రాగి (కాపర్) ధర కూడా భారీగా దూసుకెళ్తోంది. విలువైన లోహాలను మించి రాగి ధరల్లో గణనీయమైన పెరుగుదల నమోదవుతోంది. తాజాగా కాపర్ టన్ను ధర రూ.13.73 లక్షలకు చేరి రికార్డు స్థాయిని తాకింది. దీంతో పారిశ్రామిక రంగంలో కీలకమైన ఈ లోహం ధరల పెరుగుదలపై మార్కెట్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

రాగి ధర తాజాగా జనవరిలో నమోదైన ఆల్‌టైమ్ రికార్డును అధిగమించింది. అంతర్జాతీయ మార్కెట్లలో రాగికి డిమాండ్ పెరుగుతుండటం, సరఫరాకు సంబంధించిన ఆందోళనలు, అమెరికా వాణిజ్య విధానాల్లో మార్పులపై నెలకొన్న అంచనాలు ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి.

ట్రంప్ నిర్ణయాలపై అంచనాలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రిఫైన్డ్ మెటల్ దిగుమతులపై టారిఫ్‌లను మరింత పెంచే అవకాశం ఉందన్న అంచనాలు రాగి ధరలపై ప్రభావం



చూపుతున్నాయి. అమెరికాలో దిగుమతులపై సుంకాలు పెరిగితే అంతర్జాతీయంగా రాగి సరఫరా, ధరలపై ప్రభావం పడే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారుల ఆసక్తి కూడా రాగిపై పెరుగుతోంది.

డేటా సెంటర్లతో భారీ డిమాండ్

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్ల విస్తరణ వేగంగా జరుగుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత కంప్యూటింగ్ అవసరాలు పెరుగుతుండటంతో కొత్త డేటా సెంటర్ల నిర్మాణం ఊపందుకుంది. వీటికి భారీ మొత్తంలో విద్యుత్ అవసరం కావడంతో పవర్ గ్రిడ్లు, కేబుల్స్, ట్రాన్స్‌ఫార్మర్లు వంటి మౌలిక సదుపాయాల్లో రాగి వినియోగం అధికంగా ఉంటుంది. అదేవిధంగా పునరుత్పాదక ఇంధన రంగం, విద్యుత్ వాహనాలు, పవర్ గ్రిడ్ల విస్తరణలోనూ కాపర్ కీలక పాత్ర పోషిస్తోంది. సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులతో పాటు విద్యుత్ ప్రసార వ్యవస్థల అభివృద్ధి కారణంగా రాగికి డిమాండ్ మరింత పెరుగుతోంది.

సరఫరాపై ఆందోళనలు

ఒకవైపు వినియోగం వేగంగా పెరుగుతుండగా.. మరోవైపు రాగి ఉత్పత్తి, సరఫరా విషయంలో ఎదురయ్యే సవాళ్లు ధరలకు మద్దతు ఇస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో విద్యుదీకరణ వేగం పెరుగుతున్న నేపథ్యంలో రాబోయే సంవత్సరాల్లో కాపర్‌కు డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందన్న అంచనాలు ఉన్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో రాగి ధరలు భవిష్యత్తులోనూ కీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది.

భారీగా పెరిగిన బంగారం ధరలు

హైదరాబాద్

గత రెండు రోజులుగా వరుసగా తగ్గుముఖం పట్టిన బంగారం ధరలు మంగళవారం ఒక్కసారిగా భారీగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, పెట్టుబడిదారుల ఆసక్తి తదితర కారణాలతో పసిడి ధరలు మళ్లీ పైకి కదిలినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి మంగళవారం ధరల పెరుగుదల షాక్ ఇచ్చింది. బులియన్ మార్కెట్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,100 పెరిగి రూ.1,42,400కు చేరింది. మరోవైపు అధిక స్వచ్ఛత కలిగిన 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,200 పెరిగి రూ.1,55,350కు చేరుకుంది. రెండు రకాల బంగారం ధరల్లోనూ వెయ్యి రూపాయలకు పైగా పెరుగుదల నమోదవడంతో మార్కెట్‌లో పసిడి ధరలు



మరోసారి గరిష్ఠ స్థాయిల వైపు కదులుతున్నాయి. ఇక వెండి ధర విషయానికి వస్తే.. కిలో వెండి రూ.2,55,000గా కొనసాగుతోంది. బంగారం ధరలు భారీగా పెరిగినప్పటికీ వెండి ధరలో మాత్రం మంగళవారం పెద్దగా మార్పు కనిపించలేదు.

తెలుగు రాష్ట్రాల్లోనూ ఇవే ధరలు

హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు దాదాపు ఇదే స్థాయిలో కొనసాగనున్నాయి. అయితే స్థానిక పన్నులు, ఆభరణాల తయారీ చార్జీలు, వ్యాపారుల మార్జిన్ వంటి అంశాల కారణంగా నగల దుకాణాల్లో తుది ధరల్లో స్వల్పంగా తేడా ఉండొచ్చు. ముఖ్యంగా ఆభరణాలు కొనుగోలు చేసే సమయంలో బంగారం ధరతో పాటు జీఎస్టీ, మేకింగ్ చార్జీలు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. గత రెండు రోజులుగా ధరలు తగ్గడంతో పసిడి కొనుగోలు చేసేందుకు ఎదురుచూస్తున్న వినియోగదారులకు మంగళవారం పెరిగిన ధరలు నిరాశ కలిగించాయి. రానున్న రోజుల్లో అంతర్జాతీయ మార్కెట్ పరిణామాలు, డాలర్ మారకం విలువ, పెట్టుబడిదారుల కొనుగోళ్లు వంటి అంశాల ఆధారంగా బంగారం ధరల్లో మళ్లీ హెచ్చుతగ్గులు ఉండే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి.

స్పోర్ట్స్

కాషాయం కథ ముగిసె.. ఆసియాడ్‌లో నీలం జెర్సీతో టీమిండియా..!

భారత హాకీ జట్టు జెర్సీ రంగు మార్పుపై దుమారం రేపిన విషయం తెలిసిందే. ఎఫ్ఐహెచ్ హాకీ వరల్డ్‌కప్ ముందు నీలం రంగు స్థానంలో కాషాయంను ప్రవేశపెట్టడంపై విమర్శలు రాగా.. ఆ టోర్నీలో అదే జెర్సీతో ఆడిన టీమిండియా నిరాశపరిచింది. దాంతో.. రాబోయే టోర్నమెంట్లలో మునపటి బ్లూ కలర్‌నే కొనసాగించాలని భారత జట్టు నిర్ణయించుకుందని సమాచారం. త్వరలో జరుగనున్న 20వ ఆసియా క్రీడల్లో హర్మన్‌ప్రీత్ సింగ్, సలీమా టెటె సారథ్యంలోని జట్లు తమకు అచ్చొచ్చిన నీలంతోనే బరిలోకి దిగనుందని హాకీ ఇండియా వర్గాలు చెబుతున్నాయి.భారత హాకీలో కాషాయం కథ ముగిసింది. ఆగస్టులో జరిగిన ఎఫ్ఐహెచ్ పురుషుల, మహిళల హాకీ వరల్డ్‌కప్‌లో ఆరెంజ్ జెర్సీతో ఆడిన టీమిండియా.. ఈసారి సంప్రదాయ నీలం రంగుకే ఓటేయనుంది. జపాన్ ఆతిథ్యమిస్తున్న ఆసియా క్రీడల్లో నీలం రంగు జెర్సీతోనే భారత పురుషుల, మహిళల జట్లు బరిలోకి దిగనున్నాయని సమాచారం. ఈ మెగా ఈవెంట్‌లో తొలి ప్రధాన్య కిట్ రంగుగా నీలం ఉండనుందని హాకీ ఇండియా తెలిపింది. ఆసియా క్రీడల్లో భారత హాకీ జట్ల తొలి



ప్రధాన్య కిట్‌గా దేన్ని ఎంచుకుంటారు? అని భారత ఒలిపింక్ సంఘం అడిగింది. అందుకు.. మేము నీలం అని చెప్పాం. రెండో ప్రధాన్య రంగుగా కాషాయాన్ని ఎంచుకున్నాం' అని స్పోర్ట్స్ స్టార్‌తో హాకీ ఇండియా మీడియా ప్రతినిధి శేఖర్ మనోహరన్ వెల్లడించాడు. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి ఆసియా క్రీడలు మొదలవ్వనున్నాయి. అక్టోబర్ 2న మహిళల హాకీ ఫైనల్, అక్టోబర్ 3న పురుషుల హాకీ ఫైనల్ మ్యాచ్‌లు నిర్వహించనున్నారు.

యువ క్రికెటర్‌పై వేటు.. అండర్ -19 స్క్వాడ్‌లో కీలక మార్పులు..!



వయసు సంబంధిత నేరానికి పాల్పడిన యువ క్రికెటర్ రోహిత్ యాదవ్ పై భారత క్రికెట్ నియంత్రణ మండలి వేటు వేసింది. ఏజ్ ఫ్రాడ్‌ను తీవ్రంగా పరిగణించి ఇప్పటికే ఈ లెగ్ స్పిన్నర్‌పై రెండేళ్ల నిషేధం విధించిన బీసీసీఐ అండర్-19 స్క్వాడ్ నుంచి అతడిని తప్పించింది. దాంతో, ఆస్ట్రేలియా పర్యటనకు రోహిత్ స్థానంలో వన్డే మ్యాచ్‌లకు ఒకరిని, మల్టీ డే మ్యాచ్‌లకు హర్యానా క్రికెటర్‌ను ఎంపిక చేశారు సెలక్టర్లు.ఆస్ట్రేలియా పర్యటనకు ప్రకటించిన భారత అండర్-19 స్క్వాడ్‌లో కీలక మార్పులు చేసింది బీసీసీఐ. శ్రీలంకపై రాణించి ఆసీస్‌లో వన్డే, మల్టీ డే మ్యాచ్‌లకు ఎంపికైన రోహిత్ యాదవ్‌ను స్క్వాడ్ నుంచి తప్పించింది. ఏజ్ ఫ్రాడ్ కారణంగా ఇప్పటికే అతడిపై రెండేళ్లు నిషేధం విధించిన బీసీసీఐ.. ఇప్పుడు స్క్వాడ్ నుంచి తొలగించి మరో షాకిచ్చింది. రోహిత్ స్థానంలో సౌరాష్ట్ర క్రికెట్ సంఘానికి చెందిన ఆర్యన్ సవ్సని వన్డే స్క్వాడ్‌లోకి వచ్చాడు. హర్యానా క్రికెట్ సంఘానికి చెందిన స్పిన్నర్ తన్మయ్ బలోడా మల్టీ డే మ్యాచ్‌లకు ఎంపికయ్యాడు.శ్రీలంక పర్యటన సమయంలో రోహిత్ సమర్పించిన వయసు ధ్రువీకరణ పత్రాల్లో పుట్టిన సంవత్సరం వేర్వేరుగా ఉంది. ఒకదాంట్లో రోహిత్ 2007లో జన్మించినట్టు ఉండగా.. ఆధార్ కార్డులో మాత్రం 2009లో రోహిత్ పుట్టినట్టు ఉంది. ఇదివరకే ఈ విషయం తెలిసిన బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ రోహిత్‌ను జూనియర్ స్థాయిలో ఆడనివ్వలేదు. ఇప్పుడు బీసీసీఐ కూడా అతడి పుట్టిన సంవత్సరంలో తేడాలు ఉండడాన్ని తీవ్రంగా పరిగణించింది. అతడు తన వయసును దాచేందుకు ప్రయత్నించాడని నిర్ధారించుకున్న భారత బోర్డు రెండేళ్లు సస్పెండ్ చేసింది.

భారత అండర్-19 (వన్డే సిరీస్) స్క్వాడ్ : లక్ష్య రాయ్‌చందని(కెప్టెన్), యశ్‌బర్ధన్ చౌహన్(వైస్ కెప్టెన్), రజత్ బఘేల్(వికెట్ కీపర్), ఆర్యవీర్ సెహ్వాగ్, వీ.కే. వినీత్, కుషగ్ర ఓఝా, అర్జున్ రాజ్‌పుత్, మానల్ చౌహన్, అన్వయ్ ద్రవిడ్(వికెట్ కీపర్), వి.యశ్వీర్ యాదవ్, శవిన్ వినోద్, మోహిత్ ఉల్వ, చిగురుపాటి వెంకటక, కావ్య పటేల్, ఆర్యన్ సవ్సానీ.

భారత అండర్-19 (మల్టీ డే) స్క్వాడ్ : యశ్‌బర్ధన్ చౌహన్(కెప్టెన్), లక్ష్య రాయ్‌చందని(వైస్ కెప్టెన్), కుషగ్ర ఓఝా, మనాల్ చౌహన్, కుశ్ పటేల్, మానవ్ కృష్ణ(వికెట్ కీపర్), అభిప్రాయ్ బిస్వాస్(వికెట్ కీపర్), ఇషాన్ ఓం, అయాన్ అక్రమ్, ప్రణవ్ రఘువేంద్ర, ప్రియాన్ష్ సింగ్, మోహిత్ ఉల్వా, అర్యన్ యాదవ్, తన్మయ్ బలోడా.

అఫ్గనిస్థాన్‌తో టీ20లకు సుందర్ ఫిట్..

- బుమ్రాపై నిర్ణయం ఆరోజే..!

శ్రీలంక పర్యటనకు దూరమైన భారత క్రికెటర్ వాషింగ్టన్ సుందర్ ఫిట్‌నెస్ సాధించాడు. స్వదేశంలో అఫ్గనిస్థాన్ తో జరుగనున్న టీ20 సిరీస్‌కు ఎంపికైన ఈ స్పిన్ ఆల్‌రౌండర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫిట్‌నెస్ నిరూపించుకున్నాడు. దాంతో.. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో సుందర్ ఆడడం ఖాయమైంది. మరో నాలుగు రోజుల్లో తొలి మ్యాచ్ ఉన్నందున ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. ఈ స్పీడ్‌స్టర్ ఫిట్‌నెస్‌పై సెప్టెంబర్ 9వ తేదీ బుధవారం నాడు నిర్ణయం వెలువడనుంది.అఫ్గనిస్థాన్‌తో టీ20 సిరీస్‌కు మరో నాలుగు రోజులే ఉంది. స్వదేశంలో జరుగుతున్న ఈ సిరీస్‌కు ఎంపికైన ఆటగాళ్ల ఫిట్‌నెస్ కోసం నిరీక్షిస్తున్న భారత జట్టుకు గుడ్‌న్యూస్. స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ ఫిట్‌నెస్ నిరూపించుకున్నాడు. గాయంతో శ్రీలంక పర్యటనకు



దూరమైన సుందర్ బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో నిర్వహించిన ఫిట్‌నెస్ పరీక్షలో గట్టెక్కాడు.అయితే.. ఇప్పటికీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లోనే ఉన్న జస్ప్రీత్ బుమ్రా, పేస్ ఆల్‌రౌండర్లు హర్షిత్ రానా, నితీశ్ కుమార్ రెడ్డిల ఫిట్‌నెస్‌పై స్పష్టత రాలేదు. ఈ ముగ్గురు ఫిట్‌గా ఉన్నారా? లేదా? అనే విషయంపై సెప్టెంబర్ 9న బీసీసీఐ ప్రకటన చేయనుంది. సెప్టెంబర్ 13వ తేదీన కాబూలీలో తొలి టీ20తో సిరీస్ మొదలవ్వనుంది.

భారత స్క్వాడ్: శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, సంజూ శాంసన్(వికెట్ కీపర్), ఇషాన్ కిషన్(వికెట్ కీపర్), తిలక్ వర్మ(వైస్ కెప్టెన్), శివం దూబే, నితీశ్ రెడ్డి, అక్షర్ పటేల్, సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, బుమ్రా, అర్ష్‌దీప్, హర్షిత్ రానా.

చిరంజీవి 'కాకా'లో అనస్వర రాజన్..

- ఎంబీబీఎస్ స్టూడెంట్‌గా ఫస్ట్ లుక్ అదిరింది!



మలయాళం ఇండస్ట్రీలో తనదైన నటనతో గుర్తింపు తెచ్చుకున్న యువ కథానాయిక అనస్వర రాజన్ ఇప్పుడు తెలుగులో వరుస అవకాశాలతో బిజీగా మారుతోంది. ఇప్పటికే తెలుగు ప్రేక్షకులకు దగ్గరవుతున్న ఈ మలయాళీ బ్యూటీ.. తాజాగా మరో తెలుగు సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో టాలీవుడ్‌లో ఆమె జోరు మరింత పెరిగినట్లు కనిపిస్తోంది.ప్రస్తుతం అనస్వర రాజన్ చేతిలో ఉన్న ప్రాజెక్టుల్లో 'కాకా' మాత్రం ఆమె కెరీర్‌లోనే అత్యంత కీలకమైన చిత్రంగా నిలవనుంది. మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ఈ భారీ సినిమాలో అనస్వర ఓ కీలకమైన పాత్రలో కనిపించనుంది. ఈ సినిమాలో ఆమె పోషిస్తున్న పాత్రపై ఇప్పటికే ఆసక్తి నెలకొనగా.. తాజాగా ఆమె పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ మరింత క్యూరియాసిటీని పెంచింది.అనస్వర రాజన్ పుట్టినరోజు సందర్భంగా 'కాకా' చిత్రబృందం ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఇందులో అనస్వరను ఎంబీబీఎస్ విద్యార్థిని అమ్ములుగా పరిచయం చేశారు. చాలా సహజమైన, హోమ్లీ లుక్‌లో కనిపిస్తున్న ఆమె ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. సాధారణ గ్లామర్ లుక్‌కు భిన్నంగా.. ఓ మెడికల్ స్టూడెంట్‌గా అనస్వరను చూపించడం ప్రత్యేకంగా నిలిచింది. ఆమె పాత్ర సినిమాకు కథాపరంగా ఎంత ముఖ్యమో పోస్టర్‌లోనే హింట్ ఇచ్చినట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా అనస్వర వెనుక భాగంలో నీడలా కనిపిస్తున్న చిరంజీవి పాత్ర.. ఈ సినిమాలో వీరిద్దరి మధ్య ఉన్న బంధంపై ఆసక్తిని పెంచుతోంది.'కాకా' సినిమాలో అనస్వర రాజన్ చిరంజీవి కూతురు 'అమ్ములు' పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. తండ్రి-కూతుళ్ల అనుబంధం సినిమాకు కీలకమైన ఎమోషనల్ పాయింట్‌గా ఉండే అవకాశం ఉందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఫస్ట్ లుక్‌లో చిరంజీవిని నేరుగా చూపించకుండా ఆయన నీడను మాత్రమే హైలైట్ చేయడం ద్వారా.. అమ్ములు జీవితంలో ఆయన పాత్ర ఎంత కీలకమో చెప్పే ప్రయత్నం చేసినట్లు కనిపిస్తోంది. దీంతో సినిమాలో అనస్వర పాత్ర కేవలం గ్లామర్ కోసమే కాకుండా కథలో బలమైన ప్రాధాన్యత కలిగి ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.మలయాళ సినిమాలతో కెరీర్ ప్రారంభించిన అనస్వర రాజన్.. ఇప్పుడు టాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులను దక్కించుకుంటోంది. ఇప్పటికే ఆమె నటించిన తెలుగు చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంటుండగా.. తాజాగా 'అంతా రాములోరు చూసుకుంటారు' చిత్రానికి కూడా సైన్ చేసింది.దీంతో తెలుగులో ఆమె చేయబోయే సినిమాల సంఖ్య నాలుగుకు చేరినట్లు తెలుస్తోంది. అయితే వీటిలో 'కాకా' మాత్రం భారీ స్టార్ హీరోతో కలిసి నటిస్తున్న కారణంగా ఆమె కెరీర్‌కు మరింత కీలకంగా మారనుంది.మెగాస్టార్ చిరంజీవి వంటి సీనియర్ స్టార్‌తో కలిసి నటించే అవకాశం రావడం అనస్వరకు పెద్ద ప్లస్‌గా మారనుంది. ముఖ్యంగా తండ్రి-కూతుళ్ల బంధం చుట్టూ కథనం సాగితే.. ఆమె నటనకు మంచి స్కోప్ ఉండే అవకాశం ఉంది.

సెన్సార్ పూర్తి చేసుకున్న సుమంత్ 'మహేంద్రగిరి వారాహి'.!



వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరించే హీరో సుమంత్ నటిస్తున్న తాజా చిత్రం 'మహేంద్రగిరి వారాహి'. సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి 'ఖ/ూ' సర్టిఫికెట్‌ను జారీ చేసింది.ఈ చిత్రంలో సుమంత్ సరసన మీనాక్షి గోస్వామి, ఐశ్వర్య రాజేష్ మరియు మాళవికా నాయర్ నటిస్తుండగా, వెన్నెల కిషోర్ కీలక పాత్రలో కనిపించనున్నారు. అప్పా రూబెన్స్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను రాగమయూరి ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు బ్రిడ్జ్ ఫిలిప్స్ బ్యానర్‌లపై మధు కాలిపు నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 11, 2026న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

సూర్య 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఓటీటీ రిలీజ్ ఫిక్స్.

- నెట్‌ఫ్లిక్స్‌లో ఈ తేదీ నుంచి స్ట్రీమింగ్!



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. తమిళంతో పాటు తెలుగులోనూ మంచి మార్కెట్, భారీ ఫాలోయింగ్ ఉన్న సూర్య.. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తన సినిమాల పరిధిని మరింత పెంచుకుంటున్నారు. ఈ క్రమంలో ఆయన హీరోగా నటించిన లేటెస్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. టాలెంటెడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాలో సూర్యకు జోడీగా మమితా బైజు నటించారు. ఆగస్టులో థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది. ముఖ్యంగా కథలోని భావోద్వేగ అంశాలు, కుటుంబ అనుబంధాలను దర్శకుడు తెరకెక్కించిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకున్నట్లు టాక్ వచ్చింది.విశ్వనాథ్ అండ్ సన్స్' థియేట్రికల్ రన్ దాదాపుగా పూర్తవుతున్న నేపథ్యంలో.. ఇప్పుడు డిజిటల్ రిలీజ్‌పై అధికారికంగా క్లారిటీ వచ్చింది. ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే.తాజా సమాచారం ప్రకారం సెప్టెంబర్ 11 నుంచి 'విశ్వనాథ్ అండ్ సన్స్' నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. దీంతో థియేటర్లలో సినిమాను మిస్ అయిన ప్రేక్షకులతో పాటు మరోసారి కుటుంబ సమేతంగా ఈ ఎమోషనల్ డ్రామాను చూడాలనుకునే వారికి ఓటీటీ ద్వారా అవకాశం లభించనుంది. ఓటీటీ రిలీజ్ విషయంలోనూ మేకర్స్ ప్రత్యేకంగా ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమా కేవలం ఒరిజినల్ తమిళ భాషలో మాత్రమే కాకుండా పలు డబ్బింగ్ వెర్షన్లలోనూ అందుబాటులోకి రానుంది. తమిళంతో పాటు తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా 'విశ్వనాథ్ అండ్ సన్స్'ను ప్రేక్షకులు వీక్షించవచ్చు. దీంతో ఈ సినిమా రీచ్ మరింత విస్తరించే అవకాశం ఉంది. ప్రత్యేకంగా తెలుగు ప్రేక్షకులకు కూడా సినిమా అందుబాటులోకి రానుండటంతో.. సూర్య అభిమానులతో పాటు వెంకీ అట్లూరి సినిమాలను ఇష్టపడే ప్రేక్షకుల్లోనూ ఆసక్తి నెలకొంది.'విశ్వనాథ్ అండ్ సన్స్'లో సూర్య, మమితా బైజు జోడీ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఫ్యామిలీ ఎమోషన్స్‌కు ప్రాధాన్యత ఇచ్చిన కథలో వీరి పాత్రలు కథనానికి అనుగుణంగా సాగుతాయని తెలుస్తోంది.ముఖ్యంగా సూర్య తన స్టార్ ఇమేజ్‌కు భిన్నంగా ఎమోషనల్ టచ్ ఉన్న పాత్రలో కనిపించడం సినిమాకు ప్రత్యేకతగా నిలిచిందనే టాక్ వినిపించింది. మరోవైపు మమితా బైజు కూడా తన పాత్రకు తగినట్లుగా నటించి ఆకట్టుకున్నట్లు ప్రేక్షకుల నుంచి స్పందన వచ్చింది.

మరో మల్టీప్లెక్స్‌ను ప్లాన్ చేస్తున్న విజయ్ దేవరకొండ..

హైదరాబాద్‌లో ఏర్పాటుపై కసరత్తు!



టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ సినిమా థియేటర్ల వ్యాపారాన్ని విస్తరించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అల్లు అర్జున్, మహేశ్ బాబు, రవితేజ వంటి అగ్ర కథానాయకులు రెండేసి మల్టీప్లెక్స్‌లతో తమ వ్యాపారాన్ని విస్తరిస్తుండగా తాజాగా అదే బాటాలో రౌడీ హీరో కూడా నడవబోతున్నట్లు తెలుస్తుంది. ఏషియన్ గ్రూప్‌తో కలిసి ఇప్పటికే మహబూబ్‌నగర్‌లో 'ఏవీడీ సినిమాస్' పేరుతో ఒక అత్యాధునిక మల్టీప్లెక్స్‌ను నిర్వహిస్తున్న ఆయన, ఇప్పుడు మరో కొత్త మల్టీప్లెక్స్‌ను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.నార్త్ హైదరాబాద్‌లోని ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకుని మేడ్చల్ లేదా మల్కాజ్‌గిరి ప్రాంతంలో ఈ కొత్త మల్టీప్లెక్స్‌ను నిర్మించాలని ఆయన యోచిస్తున్నట్లు సినీ వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే, ఈ ప్రణాళిక ప్రస్తుతం ప్రాథమిక దశలోనే ఉందని, త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

యష్ 'టాక్సిక్'కు ఓటీటీ షాక్..

రూ.150 కోట్ల ఆఫర్ నుంచి రూ.30 కోట్లకు పడిపోయిందా?



కన్నడ రాకింగ్ స్టార్ యష్ హీరోగా తెరకెక్కిన పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. 'కేజీఎఫ్ 2' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత యష్ నటించిన సినిమా కావడంతో ఈ మూవీపై దేశవ్యాప్తంగా భారీ హైప్ ఏర్పడింది. అయితే థియేటర్లలో మాత్రం సినిమా ఆశించిన స్థాయిలో వసూళ్లు సాధించలేకపోయిందనే టాక్ వచ్చింది. ఇప్పుడు అదే ప్రభావం 'టాక్సిక్' డిజిటల్ రైట్స్‌పై పడినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. విడుదలకు ముందు భారీ మొత్తంలో ఓటీటీ సంస్థలు ఆఫర్లు ఇచ్చినప్పటికీ.. సినిమా ఫలితం తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయిందనే వార్తలు వినిపిస్తున్నాయి.టాక్సిక్'పై విడుదలకు ముందు ఉన్న క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఓ ప్రముఖ ఓటీటీ సంస్థ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కుల కోసం సుమారు రూ.150 కోట్ల ఆఫర్ చేసినట్లు సమాచారం. యష్ క్రేజ్‌తో పాటు సినిమాకు ఉన్న భారీ బజ్, టీజర్‌లో కనిపించిన బోల్డ్ కంటెంట్, స్టార్ హీరోయిన్ల గ్లామర్ వంటి అంశాలు ఈ ఆఫర్‌కు కారణమని అప్పట్లో ప్రచారం జరిగింది. అయితే ఆ సమయంలో ఈ ఆఫర్‌ను మేకర్స్ తిరస్కరించినట్లు తెలుస్తోంది. థియేటర్లలో సినిమా భారీ విజయం సాధిస్తే డిజిటల్ రైట్స్ విలువ మరింత పెరిగి రూ.200 కోట్ల వరకు వెళ్లే అవకాశం ఉందని భావించినట్లు టాక్. కానీ బాక్సాఫీస్ ఫలితం అంచనాలకు భిన్నంగా రావడంతో ఇప్పుడు లెక్కలు పూర్తిగా మారిపోయినట్లు తెలుస్తోంది. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం 'టాక్సిక్' డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్ కోసం జీ5 సుమారు రూ.30 కోట్ల ఆఫర్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. విడుదలకు ముందు వచ్చిన రూ.150 కోట్ల ఆఫర్‌తో పోలిస్తే ఇది చాలా తక్కువ మొత్తం. అంటే సినిమా విడుదలకు ముందు ఉన్న అంచనాలు, విడుదల తర్వాత వచ్చిన ఫలితం ఓటీటీ మార్కెట్‌పై ఎంత ప్రభావం చూపించాయో ఈ సంఖ్యలు చెబుతున్నాయని ట్రేడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే రూ.150 కోట్ల ఆఫర్, రూ.30 కోట్ల ప్రస్తుత ఆఫర్‌కు సంబంధించిన వివరాలపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అందువల్ల ఇవి ప్రస్తుతం మీడియా, ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారంగానే చూడాల్సి ఉంటుంది. పాన్ ఇండియా సినిమాలకు థియేట్రికల్, ఓటీటీతో పాటు శాటిలైట్ రైట్స్ కూడా కీలక ఆదాయ వనరుగా ఉంటాయి. అయితే 'టాక్సిక్' విషయంలో 'ూ' సర్టిఫికెట్ కంటెంట్ కారణంగా టెలివిజన్ ప్రసారానికి కొన్ని సమస్యలు ఎదురవుతున్నట్లు సమాచారం.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com